18.8.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:31 విలువ రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

జిల్లారైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామనాయుడు చివప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి


TECHMO PUMPSETS
IS 9079 IS 12225
శ్రీ రాజ్యలక్ష్మి ఇంజినీరింగ్ కార్పొరేషన్
J.V.R. బిల్డింగ్స్, గాంధిబొమ్మ దగ్గర, నెల్లూరు. ఫోన్ : 24865 (S) 20637 (R)

కొడుకుని కనాలని ఉరఉర!

సంతానం కల్గితే ప్రధానమంత్రిత్వం ఖాయమని జోస్యులు చెప్పారట!

ఎన్టీఆర్ దంపతులు సంతానం కోసం తహతహ లాడ్తున్నారు. రెబ్బయ్ మూడేళ్ళ వృద్ధాప్యంలో వున్న ఎన్టీఆర్‌కు ఇప్పుడు సంతానం ఏమిటి? అని ఆశ్చర్య పడటం సహజమే అయినా... నాటికి నూరుపాళ్ళు ఇది నిజం.

మెడ్విన్‌లో స్పెషల్ టెస్ట్‌లు, లండన్‌లో నిపుణుల సలహాలు

* * *

ఇద్దరు లేడీ డాక్టర్లకు కృతజ్ఞతగా పదవుల బహుమానం!

మొదటి భార్య వల్ల ఎన్టీఆర్‌కు పదకొండు మంది సంతానం కల్గారు. అలాగే లక్ష్మిపార్వతికి మొదటి భర్త వల్ల ఒక కుమారుడు వున్నాడు. రెండో పెళ్ళి చేసుకొని సంచలనం సృష్టించిన ఎన్టీఆర్, లక్ష్మి పార్వతిలు తిరిగి సంతానం పొందాలను కుంటున్నారు. ఇప్పుడు గనక ఎన్టీఆర్‌కు సంతానం కలిగితే వచ్చే లోకసభ ఎన్నికల్లో ఎన్టీఆర్ భారతదేశ ప్రధాన మంత్రి అవుతారని ఆస్థాన జ్యోతిష్యుడు నమ్మకంగా చెప్పారట. అంతేగాక ఈ సంతానం వల్ల ఎన్టీఆర్‌కు కీర్తి, ప్రతిష్టలు కూడా సమకూరు తాయని ఆ దోస్యం ఆశ పెట్టిందట. ఎన్టీఆర్ వల్ల కలిగే సంతానం ఎన్టీఆర్ ఆస్తిపాస్తులకు చట్టరీత్యా వారసు లవుతారు. దీనివల్ల లక్ష్మిపార్వతి స్థానం మరింత సుస్థిర మవుతుంది.

ఎన్టీఆర్ దంపతుల సంతాన సాఫల్యానికి ప్రముఖ గైనకాలజిస్ట్, ప్రసూతి వైద్యాలయం మాజీ సూపరింటెండెంట్, వైద్య విధాన పరిషత్ ప్రస్తుత ఛైర్మన్ అయిన డాక్టర్ మహాలక్ష్మి వైద్య పరంగా అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తున్నారు. లక్ష్మిపార్వతి వల్ల సంతానం పొందాలన్న ఎన్టీఆర్ కోరిక తీనాటిది కాదు. పెళ్ళికి ముంతే ఎన్టీఆర్ ఇందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నారు. మొదటి భర్త ద్వారామొదటి బిడ్డ పుట్టిన తర్వాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకొని వున్న లక్ష్మి పార్వతికి సుమారు మూడేళ్ల క్రిందట హైదరాబాదులోని నయాపూల్ ప్రసూతి ఆస్పత్రిలో "ట్యూబల్ రీకెనలైజేషన్" ఆపరేషన్ చేయించి తిరిగి సంతానం కలిగే అవకాశం కల్పించారు. డాక్టర్ మహాలక్ష్మి సూచన మేరకు ఆమె జూనియర్ డాక్టర్ సుశీలమ్మ ఈ ఆపరేషన్ చేశారు. ఈ విషయం అప్పట్లో పత్రికలకు కూడా పొక్కింది.

లక్ష్మిపార్వతి సంతాన సాఫల్యానికి జరిగే . మహాయజ్ఞానికి ఇప్పుడు డాక్టర్ మహాలక్ష్మి న్యాయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇటీవలనే లక్ష్మిపార్వతి రక్తం శాంపిల్స్ తెచ్చి నగరంలోని మెడ్విన్ ఆస్పత్రిలో ఇందుకు సంబంధించిన "ఎఫ్.ఎస్.హెచ్. (ఫొలిక్యులర్ స్టిమ్యులేటింగ్ హార్మోన్) "ఎల్.హెచ్. (లూటినైజింగ్ హార్మోన్)" పరీక్షలు చేయించారు. అయితే శాంపుల్స్ మీద, రిపోర్టు మీద లక్ష్మిపార్వతి పేరు లేకుండా డాక్టర్ మహాలక్ష్మి రిపరెన్స్ మాత్రం ఇచ్చారు.

ఇటీవల ముఖ్యమంత్రి దంపతులు లండన్‌కు వెళ్ళినపుడు కూడా అక్కడి ప్రముఖ ప్రసూతి సెంటర్‌లో లక్ష్మిపార్వతి ఇందుకు సంబంధించిన పరీక్షలు చేయించుకొని, తగు సూచనలు పొందారట. డాక్టర్ మహాలక్ష్మి అక్కడి నుంచి లండన్‌లోని

కొరప 11 పేజీలో

షోరూమ్‌కుతిరిగి చేరిన చీరలు!

మేడమ్ లక్ష్మి పార్వతి తనకు కానుకలుగా వచ్చిన వేలాది చీరలు, జాకెట్ ముక్కలను హైదరాబాదులోని రెండు ప్రసిద్ధ పోరుమ్‌లకు టోకున విక్రయించారు. అత్యంత రహస్యంగా జరిగిన ఈ చీరల అమ్మకాల వల్ల లక్ష్మిపార్వతికి లక్షలాది రూపాయలు ముట్టాయి. లక్ష్మి పార్వతి, ఎన్టీఆర్‌ల వివాహం నాటి నుంచి తెలుగు తమ్ముళ్లు, తెల్లెల్లు ప్రేమతో అర్పించుకున్న చీర సారెలు బండ్ల కొద్ది వేరుకు పోవటంతో లక్ష్మి పార్వతి వాటిని పోరుమ్‌లకు విక్రయించారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అన్నావదినలకు మాతన వస్త్రాలు పెట్టడం ఆలవాటుగా మారింది. అన్న గారికి పట్టు పంచె, ధోతితో సరిపెట్టుకున్నా; వదిన గారి విషయంలో మాత్రం బాగా ఖరీదైన పట్టు చీరలు సమర్పించుకొని తమ భక్తిని చాటుకునే వారు. ఒక్క చీరె అయిదు వేల నుంచి యాభై వేల రూపాయల దాకా కూడా వున్నాయి. ఈ చీరె లన్నింటిని దాదాపు రెండు మూడు ప్రముఖ పోరుమ్‌ల్లో నుంచే కొనుగోలు చేయటం వల్ల వదిన గారి పని సులువైంది. చీరెల మీద లేబిల్స్ ఆధారంగా చీరెల్ని పోగులుగా పోని నదరు పోరుమ్‌లకు అమ్మారు. అయితే వదిన గారు తొందర పడి పోరుమ్‌లకు అమ్మారు గానీ వీటిని వేలం పెడితే తెలుగు తమ్ముళ్లు, తెల్లెల్లు పోటి పడి మరీ కొని వారేమో, సినీ రంగంలో అన్న గారు ముఖానికి రంగేసుకున్న దగ్గర నుంచి ఇప్పటి దాకా సేకరించిన వివిధ వస్తువులతో ఎన్టీఆర్ మ్యూజియమ్ ఏర్పాటు చకచకా జరుగుతోంది. సాక్షాత్తు లక్ష్మిపార్వతి నడుం బిగించి అన్నగారి మ్యూజియమ్ ఏర్పాట్లు చూస్తుండటంతో దీని ప్రాముఖ్యత మరింత పెరిగింది. కాగా మ్యూజియమ్‌లో ప్రదర్శించే వస్తువుల్లో ఎక్కువగా పౌరాణిక, జానపద సినిమాల్లో వాడిన కిరీటాలు, కత్తులు, కటార్లు, కవచాలు, చెప్పులు, గదలు, పట్టు శాలువాలు, ఇతర కాస్ట్యూమ్స్ వున్నాయి. అలాగే శతదినోత్సవాలు జరుపుకున్న ఎన్టీఆర్ చిత్రాలకు వచ్చిన అవార్డులు, సన్మాన పత్రాలు కూడా కొకొల్లలు. కాగా ఎన్టీఆర్ రాజకీయ రంగంలో ప్రవేశించిన తర్వాత ప్రముఖులతో దిగిన ఫోటోలను సంవత్సరాల వారీగా మ్యూజియమ్‌లో ఏర్పాటు చేస్తున్నారు. ఎన్టీఆర్ ప్రారంభోత్సవాల సందర్భంగా ఉపయోగించిన వెండి కత్తెరలు ఈ మ్యూజియమ్‌లో అదనపు ఆకర్షణ. ప్రారంభోత్సవాలకు రిబ్బను కత్తిరించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేసిన వెండి కత్తెర్లను ఎన్టీఆర్ మొహమాటం లేకుండా ఇంటికి తెచ్చుకుంటారు. సినీ రంగంలో కూడా కండువాల దగ్గర నుంచి విలువైన కాస్ట్యూమ్స్‌ను కూడా అయన ఇలాగే సొంతం చేసుకునే వారట.



డిపాజిట్ల సేకరణ మాసం సందర్భంగా
16-8-95 నుండి 16-9-95 వరకు

ఏపిల్ ఫైనాన్స్

వారి నూతన నెల్లూరు శాఖ తమ కార్యాలయ ఆవరణలో 7-9-95 వ తేది గురువారం జరుగనున్న

ఖాతాదారుల దినోత్సవమునకు

మిమ్మల్ని ఆదర పూర్వకముగా ఆహ్వానిస్తోంది.

ఈ శుభ సందర్భంగా
6-9-95వ తేది బుధవారం సా॥
కస్తూరిబా కళా క్షేత్రం, పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ ఎదురుగా దర్గామిట్ట నెల్లూరు నందు శ్రీఘంటసాల విజయకుమార్ అండ్ పార్టీ వారిచే "మ్యూజికల్ నైట్" మరియు మిమిక్రీ ఏర్పాటు చేయడమైనది.

అధిక వడ్డీ, అత్యధిక భద్రతనిచ్చే
(MAAA Rating by ICRA)
మా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వివరములకై సంప్రదించండి.

Apple
Credit Corporation Limited
Great Relationships

డోర్ నెం. 16-352-2, స్వాగత్ హోటల్ కాంప్లెక్స్, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, మద్రాసు బస్టాండ్ వద్ద
నెల్లూరు - 524 003. ఫోన్ : 25535

B.R. ADS. TEL : 24851

అస్థిరత్వం తప్పదు- అయినా షేర్లు చవకే!

షేర్‌లోకం

విదేశీసంస్థలు భారతీయ షేర్ల పై చాలా ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి

డాక్టర్ఎ.దుర్గాప్రసాద్

క్యారీ ఫార్వర్డ్ విధానం పై సెబి తీసుకున్న వివాదాస్పద నిర్ణయం షేర్ మార్కెట్‌ను తాత్కాలికంగా సంక్షుభితం చేసినా, తిరిగి యథా పూర్వస్థితి నెలకొని వుంది. మహారాష్ట్ర ప్రభుత్వం ఎన్‌రాన్ విద్యుత్ ప్రాజెక్టును రద్దు చేయడం వల్ల మార్కెట్ పూర్తిగా పతనమై పోతుందేమోనన్న భయం కూడా తొలగి పోయింది. ఇటువంటి ఆటుపోట్లు ఎన్ని వచ్చినప్పటికీ, ఎంతటి అస్థిర పరిస్థితులు నెలకొంటు న్నప్పటికీ మార్కెట్ స్థిరంగా వుండడం అదృష్టం. ఎన్‌రాన్ విద్యుత్ పథకం రద్దు ప్రకటన వెలువడిన 24 గంటల లోపల బొంబాయి ఇండెక్స్ 3380 నుంచి 3420 పాయింట్ల మధ్య స్థిరంగా నిలబడి పోయింది. విదేశీ సంస్థల మద్దతు పుష్కలంగా లభించడమే దీనికి కారణం. మెరిల్ లించ్ విదేశీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ భారతీయ స్టాక్ మార్కెట్ పై ఆశావహమైన అభిప్రాయం వెలువ రించింది. ప్రపంచ మార్కెట్‌తో పోలిస్తే భారత దేశంలో తక్కువ ధరకు మంచి షేర్లు లభిస్తున్నాయని, పెట్టుబడి పెట్టడానికి అత్యంత క్షేమకర ధరలు వున్నాయని మెరిల్ లించ్ అభిప్రాయ పడుతున్నది. షేర్ మార్కెట్‌ను నిలబెట్ట డానికి ఇటువంటి బలీయమైన విదేశీ సంస్థల మద్దతు చాలా అవసరం.

ఈ వారంలో రెండు సెలవుల వల్ల కొనుగోళ్లు పెద్దగా జరగలేదు. అమ్మకాల వత్తిడి కూడా చెప్పుకో దగిన స్థాయిలో లేదు.

ఆగస్టు 16 తేది బొంబాయి స్టాక్ ఎక్ఛేంజిలో 200 కోట్ల వ్యాపారం జరిగింది. మార్కెట్‌లో వున్న మొత్తం షేర్ల విలువలో ఇది 0.05 శాతంతో సమానం. ఇంత మాత్రం పరిమాణంలో వ్యాపారం జరిగినా, లిక్విడిటీ బాగా వుంటుంది. అయితే మార్కెట్ ఇంకా వృద్ధి చెంద వలసిన అవసరం వుంది. రిలయన్స్, టాటా కంపెనీల షేర్ల విషయమే చూస్తే, రోజుకు 3 లక్షల షేర్లకు మించి వ్యాపారం జరగడం లేదు. ఇది వరకు ఇవే షేర్లు 15 లక్షలకు పైగా రోజూ చేతులు మారేవి. టెల్కో, మహీంద్ర అండ్ మహీంద్ర కంపెనీ బోనస్ ఇస్తుందన్న వార్త వెలువడడం వల్ల ఆ కంపెనీ షేర్ల పై వ్యాపారం జోరుగా వుంది.



16 తేది ఎల్.బి.ని, విద్యుత్ రేట్ల పెంపుదలకు నిరసనగా కలెక్టరేట్ ఎదుట యువ కాంగ్రెస్ ధర్నా; ముందు వరుసలో మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి, కె.వి.రాఘవరెడ్డి, చాట్ల నరసింహా రావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు దేవూరు దేవకుమార్ రెడ్డి తదితరులు

...షేర్లు మాత్రం బాగా ట్రేడ్ అవుతున్నాయి.

ఇటువంటి ఒకటి రెండు ఆశా కిరణాలు కన్పిస్తు న్నప్పటికీ, మార్కెట్‌లో అస్థిరత్వ పరిస్థితులు చాలా కాలం కొనసాగ నున్నాయన్నది నిజం. కేంద్ర ప్రభుత్వంలో రాజకీయ అస్థిరత, ద్రవ్య సంబంధ లోటు పెరుగుదల, అదుపు తప్పుతున్న బడ్జెట్ లోటు, ప్రభుత్వ రుణాల పై వడ్డీ భారం వంటి అంశాలన్నీ అస్థిరత్వాన్ని చాలా కాలం కొనసాగించి తీరుతాయి. అప్పటి వరకు షేర్ మార్కెట్ మంద కొడిగానే వుంటుంది. స్వదేశీ ఆర్థిక సంస్థలు కొనుగోళ్లు ప్రారంభించి, ఒకటి రెండు సానుకూల పరిణామాలు సంభవిస్తే తప్ప సాధారణ ఇన్వెస్టర్లు మార్కెట్‌లోకి ప్రవేశించరు.

గొర్రెలు, చెట్ల కంపెనీలు కొంప ముంచుతాయి జాగ్రత్త!

కేరళ రాష్ట్రంలో విస్తృత ప్రచారంలో వున్న ప్లాంటేషన్ పథకాలు, గొర్రెల యూనిట్ల - కంపెనీల పై పోలీసులు దాడి చేశారు. ఈ దాడులలో ఆసక్తి కరమైన విషయాలు బయట పడినాయి. పలు సంస్థలు అసలు కంపెనీల చట్టం క్రింద రిజిష్టర్ కాలేదు. ఇతర రాష్ట్రాల దొంగ రిజిష్టర్ నంబర్లతో వ్యాపారం చేస్తున్నారు. పెట్టుబడి దారులు తమకు చెల్లించే డబ్బును ఇందిరా వికాస పత్రాల వంటి వాటిలో మదుపుచేసి సెక్యూరిటీ కల్పిస్తున్నట్లు వీరు చేస్తున్న ప్రచారం కూడా మోసమని తేలింది. పత్రికా ప్రకటనలలో చెప్పేది ఒకటి, చేసేది వేరొకటి.

బ్రహ్మపుత్ర ప్లాంటేషన్ అనే కంపెనీ 10 సంవత్సరాలలో, పెట్టిన పెట్టుబడి 133 రెట్లు పెరుగు తుందని ప్రకటించింది. విపరీతమైన ప్రచారం ఇచ్చి, కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేశారు. పోలీసుల దాడి జరిపిన తర్వాత తెలిసిన నిజం- వీరి వద్ద ఒక్క ఎకరా భూమి కూడా లేదన్నది. ఆ కంపెనీ నిర్వాహకులను అరెస్ట్ చేశారు. అందులో పెట్టుబడి పెట్టిన వారంతా మునిగిపోయినట్లే లెక్క.

అలకనంద గోట్ ఫార్మ్స్ అనే మరొక సంస్థ ఇటువంటి ఆకర్షణీయ ప్రకటనలు, ప్రచారంతోనే కోట్లాది రూపాయలు దండింది. పోలీసుల దర్యాప్తులో వీరి వద్ద ఒక్క గొర్రె కూడా లేదని తేలింది.

ఆంధ్ర ప్రదేశ్‌లో మరీ ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో కూడా పలు గొర్రెల కంపెనీలు పుట్టుకొని వస్తున్నాయి. వీటిలో నిజంగా వ్యాపారం చేసే సామర్థ్యం, చిత్తశుద్ధి కల్గిన సంస్థలు కొన్ని మాత్రమే. అధిక భాగం సంస్థలు అమాయక ప్రజల నుంచి అబద్ధాలు చెప్పి లక్షలు, కోట్లు దండడానికి పథకాలు రచిస్తున్నాయి. కొందరు ఇప్పటికే దండినారు కూడా!

చెట్లు, గొర్రెల పేరుతో ముందుకు వస్తున్న కంపెనీల పట్ల జాగ్రత్తగా వుండడం అవసరం.

భూమి వుండదు; గొర్రెలూ వుండవు; అంతా మోసం!

వీటితో పాటు ఈ మధ్య బెనిఫిట్ ఫండ్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. అసలు, వడ్డీ కలిపి 5 సంవత్సరాల తర్వాత 3 రెట్లు తిరిగి ఇస్తామని వీరు ప్రచారం చేస్తున్నారు. ఫిక్సెడ్ డిపాజిట్లని వీటికి పేరు పెట్టారు.

పబ్లిక్‌లో మంచి గుడ్‌విల్ కల్గిన టేకు, మ్యాంగో, టైంషేర్ వంటి పథకాలు నడిపే ప్రసిద్ధ కంపెనీలు కూడా మోసం, ధన దుర్వినియోగం, నిధుల తరలింపు వంటి అక్రమాలకు పాల్పడు తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రజలు ఇటువంటి పథకాలకు ఆకర్షితులై, డబ్బు పెట్టి, చేతులు కాల్చుకోకుండా చూసుకోవడం మంచిది.

జార్డైన్‌ఫ్లైమింగ్- చేతులు కాల్తాయి!

విదేశాలలో చాలా మంచి పేరున్న "జార్డైన్ ఫ్లైమింగ్" సంస్థ సెప్టంబర్ నెలలో భారత దేశంలో ఒక మ్యుచ్యువల్ ఫండ్‌ను జారీ చేయబోతున్నది. దీనికి ప్రపంచ మార్కెట్‌లో సుస్థిర స్థానం వున్నప్పటికీ, ఇండియాలో అప్పుడున్న పరిస్థితులలో మ్యుచ్యువల్ ఫండ్ ద్వారా లాభాలు చూపించి, పెట్టుబడి దారులను సంతోష పెట్టగలరను కోవడం భ్రమ. ఇటువంటి పరిస్థితే కల్గిన మోర్గాన్ స్టాన్లీలో వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ఎంత నష్ట పోయింది మనకు తెలిసిన విషయమే.

జార్డైన్ ఫ్లెమింగ్ కేవలం 10 కోట్ల ఫండ్ విడుదల చేస్తున్నది. ఇది చాలా చిన్న మొత్తం. మాస్టర్ గెయిన్ 92 పథకం క్రింద యుటిఐ నుంచి డబ్బు వెనక్కు తీసుకున్న వారిలో 10 శాతం మంది ఇందులో పెట్టుబడి పెట్టినా వీరి అవసరం తీరిపోతుంది. అయితే 5 వేల

కొరవ 7 పేజీలో

ఉత్తరక్రియలు



మా తండ్రి

మోర్ల ఆనందరావు గారు

మెంబర్ - ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, వైస్ ప్రెసిడెంట్ - జిల్లా కాంగ్రెస్ (ఐ)
11.8.95 తేది శుక్రవారం ఆకస్మికంగా పరమపదించారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగచేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

పెద్దకర్మ

24.8.95 తేది గురువారం బుచ్చిరెడ్డిపాళెం, కొనేటిమిట్ట (మోర్లవారివీధి) లో మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియ గోరుతాము.

కుమారులు
మోర్ల వినోద్‌కుమార్
మోర్ల అనిల్‌కుమార్

సోదరులు
మోర్ల సుబ్రమణ్యం
మోర్ల భాస్కరరావు

బావమరుదులు: బాపూజీ బ్రదర్స్

దండప్రయోగం

నార్వేకు చెందిన విహార యాత్రికుడు హాన్స్ క్రిష్టియన్ ఓస్తో హత్య సభ్య మానవ సమాజానికి తలవంపులు తెచ్చింది. కాశ్మీర్ అందాలను తనివి తీరా చూడాలనే ఉత్సుకతతో వేల మైళ్ల దూరం నుంచి వచ్చిన ఆ విదేశీయుడికి అందాలు చిందే సుందర కాశ్మీర్ సీమ మృత్యు బిలంగా మారడం ఒళ్లు జలదరింప జేసే దారుణం. మానవత్వ మన్నదే లేని పశువుల వలె ప్రవర్తించారు ఆల్‌ఫరాన్ తీవ్రవాదులు.

కాశ్మీర్ సమస్యను శాంతియుత మార్గంలో, వివాదాలకు అతీతంగా, రాజకీయ పరమైన సాధ్యత్వంతో పరిష్కరించాలన్న ప్రధాని శ్రీ పివి నరసింహా రావు గారి ప్రణాళికను నవ్వుల పాలు జేసింది ఈ ఘాతుక చర్య.

అల్‌ఫరాన్ అనబడే మత మౌఢ్యుల గుంపు చెరలో ఐదుగురు విదేశీయులు బందీలుగా చిక్కి నెల రోజులు గడిచి పోయాయి. జైళ్లలో వున్న తమ తోటి తీవ్రవాదులను విడిపిస్తే తప్ప బందీలను విడిచి పెట్టేది లేదని వీరు ప్రతి రోజూ బెదిరిస్తున్నారు. ఖైదీలను వదిలేది లేదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి ఏ వంద మార్లో ఖరాఖండిగా చెప్పింది. ఈ కిడ్నాప్ పై ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న నిరసన, విదేశీ ప్రభుత్వాలు తీవ్రవాద సంస్థల పై తెస్తున్న ఒత్తిడి, ప్రభుత్వ దృఢ వైఖరి వల్ల ఆ ముష్కరులు మనసు మార్చుకొని బందీలను విడిచి పెడతారనే ఆశ కల్గుతున్న సమయంలో ఈ ఘాతుకం జరగడం నిజంగా విచార కరం. వారెంతటి రాక్షస మూకలంటే, పాపమా నార్వే దేశస్థుణ్ణి కిరాతకంగా చంపి, తల నుంచి మొండెం వేరు చేసి, రెండూ విడి విడిగా విసిరి పారేశారు. చంపడానికి ముందు ఆ నిర్భాగ్యుడ్ని ఎన్ని చిత్ర హింసలు పెట్టి వుంటారో తల్చుకొంటే ఎవరికైనా గుండె చెరువౌతుంది.

కొన్ని వేల మంది పోలీసులు, అంతే సంఖ్యలో సైనికులు, పారా మిలటరీ దళాలు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నప్పటికీ కాశ్మీర్ లోయలో తీవ్రవాదుల ఆటలు యదేచ్ఛగా సాగి పోతుండడం ఆందోళన చెంద వలసిన విషయం. సైనికుల సంఖ్య పెంచే కొద్ది పాకిస్తాన్ ముష్కరుల అరాచకాలూ పెరిగి పోతున్నాయి. వారిని అదుపు చేయడం అసాధ్యంగా పరిణ మిస్తున్నది. ఆ మధ్య జరిగిన చరారే - ఎ - షరీఫ్ దర్గా దగ్ధం. ఈ దుర్మార్గానికి పాల్పడిన కరడు కట్టిన నర హంతకులు స్వేచ్ఛగా సైనికుల కళ్ళు కప్పి దేశం వదల్ పారిపోయిన సంఘటనలు, ఆఫ్ఘనిస్తాన్ నుంచి కిరాయి హంతకులు తమకు తోచి నప్పుడల్లా కాశ్మీర్‌లోకి వచ్చి, నరమేధం కొనసాగించి, పని ముగియగానే తిరిగి వెళ్లి పోగల్గడం వంటి సన్నివేశాలు సైనికుల వైఫల్యాన్ని చాటి చెప్తున్నాయి.

ఇది కేవలం సైనికుల వైఫల్యమని భావించడం పొరపాటు. ఇందులో ప్రధాన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. కాశ్మీర్ విషయంలో కఠిన నిర్ణయాలు తీసు కోవడానికి భయపడు తున్నది ప్రభుత్వం. కాశ్మీర్ సమస్య చాలా సున్నితమైన మత పర, సరిహద్దు సంబంధిత, పాంథిక పరిణామాలతో ముడి పడివున్న మాట నిజమే. తొందర పడి కాశ్మీరీయుల మనసును కష్ట పెడితే వేర్పాటు వాద ధోరణులు మరింతగా ప్రబలే ప్రమాద ముందన్న అభిప్రాయం ఆలోచించ దగినదే. ఏ చిన్న పొరపాటు చేసినా దాన్ని గోరంతలు కొండంతలుగా ప్రచారం చేసి ముస్లిం దేశాలలో భారత వ్యతిరేక, విద్వేష భావాలను ప్రేరేపించడానికి పాకిస్తాన్ గుంట నక్కవలె కాచుకొని వున్న సంగతీ నిజమే. కానీ ఆ భయాలతో తీవ్రవాదుల దుర్మార్గాలను చూస్తూ సహించడం ఆత్మహత్యా సదృశ మౌతుంది. సామాన్య ప్రజల పై దౌర్జన్యాలు చేస్తే ప్రపంచం గర్హిస్తుంది కాని, నర హంతకులను నడి రోడ్లో కాల్చి పారేసినా అభ్యంతరం చెప్పదు. అల్ ఫరాన్ తీవ్రవాదుల చేతిలో చిక్కిన తమ దేశస్తుల విడుదల కోసం జైళ్లలోని కిరాతకులకు స్వేచ్ఛ ప్రసాదించ నవసరం లేదని అమెరికా, బ్రిటన్ దౌత్యాధికారులు చేసిన ప్రకటనే ఇందుకు నిదర్శనం. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ తేడాను, తీవ్రవాదుల పట్ల కఠిన వైఖరి నవలంబించ వలసిన అవసరాన్ని గుర్తించాలి. సరిహద్దులు దాటి లోపలకు కొరబడి వచ్చే పాకిస్తాన్ ఏజంట్లను, కిరాయి హంతకులను నిర్దాక్షిణ్యంగా కాల్చి పారేయడం; ఇప్పటికే లోపల చేరి రక్త ప్రవాహాలు సృష్టిస్తున్న పశువులను గుర్తించి ఏరి పారేయడం జరగాలి. ఈ విషయంలో ఏ మాత్రం సానుభూతి, దయ చూప వలసిన అగత్యం లేదు. నరమాంసపు రుచి మరిగిన క్రూర మృగాలు మంచి మాటలతో, బుజ్జగింపు వైఖరితో లొంగరు. దండ ప్రయోగమే ఆ వ్యాధికి సరైన మందు.

జమ్మిరైతు

ఇటువంటి కలెక్టర్లు వుంటే అందరికీ న్యాయం జరుగుతుంది!

ఆగష్టు 7,8 తేదీల్లో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్టాఫ్ నర్సుల నియామకాలకై, ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ నియామకాల ఎంపికకు ఆ జిల్లా కలెక్టర్ ఉమా మహేశ్వర రావు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. 7 తేది ఉదయం వ్రాత పరీక్ష నిర్వహించి, వచ్చిన 362 అభ్యర్థులలో 221 మంది పాసైనట్లు ప్రకటించారు. 8 తేది ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించి రాత్రి 1.30కి ఎంపిక అయిన వారి జాబితాను బోర్డు పై ప్రకటించి వేశారు. అధికార పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల సిఫార్సులతో, డబ్బుతో ఆ ప్రాంగణం లోపల మరు తిరుగు తుండినారు. కాని కలెక్టర్ వాటిని పట్టించు కోలేదు. ప్రతిభే ఆధారంగా ఎంపిక చేశారు. దీనివల్ల పలువురు నిరుద్యోగ పేద యువతులకు ఉద్యోగాలు వచ్చాయి. వారిలో ఎవరి సిఫార్సు లేకుండా వెళ్లిన నా భార్య కూడా వుంది. ఉమా మహేశ్వర రావు వంటి కలెక్టర్లు ప్రతి జిల్లాలో వుంటే అర్హులకు అన్ని విషయాల్లో న్యాయం జరుగుతుంది.

చంద్రశేఖరపురం -ఎం.సుధాకర్

జనార్దనరెడ్డి పై విమర్శ వై.ఎస్.కు తగదు!

పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జనార్దన రెడ్డిని విమర్శించడం సహేతుకంగా లేదు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో జనార్దన రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి, కొట్లవిజయ భాస్కర రెడ్డి, చెన్నారెడ్డి, జలగం వెంగళ రావు ఇతనిది నాయక గణము, వారి శిష్యగణము ఇప్పటి నుంచైనా కలసికట్టుగా పనిచేస్తే మంచిది. అంతేగాని ఎవరి దారిలో వారు ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించు కొంటూ పోతే ప్రజల ముందు చులకనై పోతారు. జనార్దన రెడ్డి ఒకేసారి ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచారని వై.ఎస్. విమర్శ చేశారు. కాని రాజశేఖర రెడ్డివలె రౌడీయిజం, మారణా యుధాలతో ప్రజలను భయభ్రాంతులు చేసి రిగ్గింగ్ చేసి గెలువలేక పోవడం సిగ్గు చేటవలసిన విషయమేమో కాదు? ఇటువంటి పద్ధతులు నెల్లూరు జిల్లాలో ఏ నాయకుడూ పాటించలేదు. మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రమంతా విసిన వ్యతిరేక గాలి వెంకటగిరిని కూడా తాకింది. జనార్దన రెడ్డి ఓడిపోయిన తరువాత వెంకటగిరి ప్రజలు తాము చేసిన తప్పుకు బాధ పడుతున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నాళ్లు వున్నారన్నది కాదు కావల్సింది; నియోజక వర్గ ప్రజలకు ఆమేమి చేసింది ఆలోచించు కోవాలి.

నెల్లూరు -రవికుమార్

జనవాణి

న్యాయపంచాయితీ బిల్లులో లొసుగులు

న్యాయ పంచాయితీలలో

కొరవ 10 పేజీలో

జమ్మిరైతు

17.8.1945

వ్యవ: 0-1-6 పేజీలు:8

నెల్లూరుముచ్చట్లు

లక్కీబోర్డు

లక్కీబోర్డు దోపిడి చాలా జాస్తిగా వుంది. పోగొట్టుకున్న వాళ్ళు అనంతంగా వున్నారు. వాళ్ళు తమ పేర్లు వేయవద్దని చెపుతున్నా పట్టికు దోపిడి సంరక్షణార్థం కొన్ని పేర్లయినా బయట పెడు తున్నందుకు ఆ వ్యక్తులు క్షమించాలి.

పోగొట్టుకున్న వ్యక్తులు

1. జయలక్ష్మిపోరు, సుమారు 900; 2. హోటలు మల్లయ రెండు మాట్లు చేరి 1000; 3. అల్లూరు సుబ్బ రామిరెడ్డి, సుమారు 300;

యిట్లా దినదినం యిందరో పోగొట్టుకొని నెత్తిన గుడ్డ వేసుకొని పోతున్నారు. ఓ కలక్టరూ, సూపరెంటు దొరల్లారా! తమరు యీ దోపిడి సంకయినా ఆపుతారా లేదా?

నేట్లశేసు

హైకోర్టులో ట్రాన్స్‌ఫర్ పిటిషన్ 15 తేది తోసివేస్తూ, జిల్లా కలక్టరు దగ్గర పెట్టుకో మన్నారు. కావల్లో కేసు విచారణ 21 తేదికి వాయిదా వేయబడ్డది. 24వ ముద్దాయి గుంటూరు 1122 నంబరు హెడ్ కానిస్టేబిల్ పి. బాలయ్య బాబై 17 దినాలాయి నాడు. ఇక 25 మంది ముద్దాయిల మీదనే విచారణ 8 తేది వాయిదా నారు పూచీ ఇచ్చి గూడా ముద్దాయి గూడూరు సుబ్బయ్య వోజరు కానందుకు 20 రూ. జాల్మానాయున్నూ 16 తేది ముద్దాయి ఆలహరి సోములు ఆలస్యంగా వచ్చినందుకు 30 రూ జాల్మానా యున్నూ విధింపబడ్డది.

ప్రశ్నం

అధ్యక్షం వారి విధి పుట్టిల్లున్నూ, సూళ్లూరు పేట యిలాకా బొంతల పాళెం అత్తగారి యిల్లున్నూ కలిగిన ఒక బ్రాహ్మణ స్త్రీ 8 తేది రాత్రి నెల్లూరు వద్ద కాలువలో బడ్డట్టున్నూ 12 తేది పంటపాళెం వద్ద తేలి శవాన్ని గుర్తించి నట్లున్నూ తెలుస్తున్నది.

86 యిండ్ల దహనం

నెల్లూరు రిజర్వు పోలీసు యిలాకా వూరిలో వేయబడిన తాత్కాలిక పెర్లు 6 లైన్లు అనగా 86 కాపురాలున్న గదులు 16 తేది

50 ఏళ్ళ క్రితం ఈ వారం

మధ్యాహ్నం తగుల బడ్డవి. సామాను బయట తీసే వ్యవధి గూడా లేదు. చాలా నష్టం.

ఉరిశిక్ష

సెత్ మోహరులో ఆదవార్ తకరారు సందర్భంలో దొమ్మరాళ్ళ వడ్డివాళ్లు కొట్టుకొనుటలో ఒకరు చనిపోయారు. ఆ కేసులో ముద్దాయి చల్లా తోకవారు ఉరఫ్ వెంకటి గాడికి 15 తేది సెషన్సు జడ్జి ఉరిశిక్ష విధించారు.

కొనసాగింపు 10 పేజీలో

మా బావ

శ్రద్ధాంజలి



యం. బాబుసింగ్

11.8.95 తేది శుక్రవారం ఆకస్మికంగా పరమపదించారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

అల్లూరు నాగేంద్రసింగ్
మూలపేట, నెల్లూరు -3.

నెల్లూరులో "చెంగాళమ్మ తిరునాళ్లు"

"మునీశ్వరుడు పదమూడేళ్లు చేసిన తపస్సు ఫలించింది"

నూళ్లూరుపేట చెంగాళమ్మ తిరునాళ్ల సందడి 14 తేది నెల్లూరు టౌన్‌లో ప్రత్యక్ష మైంది. శ్రీ వేనాటి మునిరెడ్డి జిల్లా సెంట్రల్ బ్యాంకు అధ్యక్ష పదవి స్వీకరించిన సంచర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అట్టహాసం, ఆర్భాటాలు అవధులు మీరాయి. నూళ్లూరు పేట నుండి వేలాదిగా తరలి వచ్చిన వేనాటి సోదరుల అభిమానులు, ఆత్మీయులతో బ్యాంకు ఆవరణ కిటకిట లాడిపోయింది. బ్యాంకు భవనాన్ని కొత్త పెళ్లి కొరుకు రాక పురస్కరించుకొని, నవ వధువులా విద్యుత్ దీపాలతో సింగారించారు. లక్ష రూపాయలకు పైగా వెలువ చేసే టపాకాయల మోతతో పరిసర ప్రాంతాల్లోని ప్రజల చెవులకు తుప్పు వదలి పోయింది. అభిమానులు వేసిన పూల మాలల గుట్ట వేనాటి సోదరులకు నూళ్లూరు పేటలో వున్న అభిమానాన్ని చాటి చెప్పింది. రామ్మూర్తి నగర్‌లోని తన స్వగృహం నుండి బయలు దేరిన ఊరేగింపు వందలాది వాహనాలతో సభాస్థలికి వచ్చేందుకు రెండు గంటలకు పైగా సమయం తీసుకున్నది. పాలం పనుల్లో మునిగి వున్న రైతుగా ఎన్టీఆర్ పరుచు ప్రియురాలి పలె బుట్టలో భోజనం తీసుక వెళుతున్న లక్ష్మి పార్వతిల కటౌట్ పలువురిని ఆకర్షించింది.

వేదిక పై సహకార, మద్య నిషేధ, బిసి సంక్షేమ శాఖ మంత్రి, దేవేంద్ర గౌడ్; కార్పొరేషన్ ఛైర్మన్లు నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి, డేగా వారసింహా రెడ్డి, వైటి నాయుడు; ఎమ్మెల్యేలు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, పరసా రత్నం, చంద్ర మోహన్ రెడ్డి, లక్ష్మయ్య నాయుడు, విజయ రామిరెడ్డి తదితరులు ఆసీనులయ్యారు. తొలుత మాట్లాడిన ఎమ్మెల్యే పరసా రత్నం "13 ఏళ్ల మునీశ్వరుని తపస్సు కు అన్నమెచ్చి రెండు పదవులు ప్రసాదించినట్లు చెప్పారు. తెలుగు దేశం పార్టీ కేంద్ర కమిటీ సభ్యురు టిజివాడ ఓబులరెడ్డి మునిరెడ్డికి పదవి రావడం సంతోష మన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కంధం విజయ రామిరెడ్డి, "నూళ్లూరు పేట



మణిరత్నం" మునిరెడ్డంటూ; నిజాయితీ పరుడు కాబట్టి బ్యాంకు అభివృద్ధి చెంది తీరుతుందన్నారు. గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గా ప్రసాద్ మునిరెడ్డి కింగ్ మేకర్ అని చెప్పారు. సెంట్రల్ బ్యాంకు, మార్కెటింగ్ సొసైటిలు రెండూ తెలుగు దేశం పార్టీకి ఏకగ్రీవంగా రావడం గొప్ప విషయమని ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు సంతోష పడుతూ చెప్పుకొన్నారు. డేగా నారసింహా రెడ్డి మునిరెడ్డిని ప్రశంసిస్తూ 13 సంవత్సరాలుగా నిస్వార్థంగా పార్టీ జెండా మోసినందువల్లే ఈ రోజు రెండు పదవులు దక్కినట్లు చెప్పారు. నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ "మునీశ్వరుడు ఇక నుండి ఆశ్రమంలో (బ్యాంకు) లో వుంటాడు. నమస్కారం పెట్టి పనులు చేయించు కొందాం" బ్యాంకు దుమ్ము మునిరెడ్డి దులుపుతాడు కాబట్టి ఆయనకు పదవిని అన్న కట్ట బెట్టినట్లు తనదైన స్టైల్‌లో చెప్పారు. రాపూరు ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, మునిరెడ్డికి లభించిన పార్టీ పదవులు రెండూ సామాన్య పార్టీ కార్యకర్తలకు కట్టిన పట్టంగా గుర్తించాలన్నారు. పదవులే లేకుండా వుండిన తనకు మునిరెడ్డికి ఇన్నాళ్లకు కాపవిమోచనం అయినట్లు చెప్పారు. నర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన రెడ్డి మునిరెడ్డి సుఖంగా జరిగే కాలంలో రెండు పదవులూ కొట్టారని తర్జ పడ్డారు. తాను పార్టీ కష్టంలో వున్నప్పుడు మునిరెడ్డి ప్రస్తుతం చేపట్టిన రెండు పదవులూ నిర్వహించినట్లు చెప్పారు. వేనాటి మునిరెడ్డి కృతజ్ఞతలు తెలియ జెస్తూ తన పదవులు రెండూ లక్ష్మిపార్వతి ఎన్టీఆర్‌ల భిక్ష అన్నారు. నేను నాయకుడ్ని కాదు, కార్యకర్తలు నన్ను నాయకుడ్ని చేసి నడిపించారు. ఇంత మంది నన్ను అభిమానిస్తున్నారని

కొరవ 11 పేజీలో



కెవిఆర్ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న నెల్లూరు లైన్స్ క్లబ్ సేవాప్రియ అధ్యక్షురాలు ఐ. ప్రమీలారాణి, అమృత, పరిమళ.

సారంలేని ఆగస్ట్ 15

మామూలుగానే సర్కారీ మొక్కుబడి కార్యక్రమమైన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఈసారి మరీ పాడా పీదాగా జరిపి చేతులు దులుపు కున్నారు. మన జిల్లాలోని అధికారులు! ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు స్వాతంత్ర్య దినోత్సవ జిల్లా పేరేడ్‌లలో కొన్ని మార్పు చెర్పులు చేశారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అభివృద్ధి నివేదికలు చదివే కలెక్టర్ల నుంచి ఆ బాధ్యత తప్పించి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రుల చేతుల మీదుగా జరిపించ మన్నారట, మన జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రి అయిన టి. దేవేందర్ గౌడ్ ఆ మొక్కుబడి తీర్చారు. ప్రసన్న కుమార్ రెడ్డికి అనారోగ్యం వల్ల పేరేడ్‌లో గైర్హాజర్; జిల్లా కలెక్టర్ సెలవ్‌లో వుండడం వల్ల కొత్త జెసి గిరిధర్ చెక్తిన పడింది బరువంతా! మంత్రి గారు చదివిన అభివృద్ధి నివేదిక పాత గ్రామోఫోన్ రికార్డును తలపింప జేసింది.

నెల్లూరు సంగతులు

ఒకే ఒక అంశం వుంది. కొత్తగా చెప్పడానికి ఉపగ్రహం సర్వే ఆధారంగా జిల్లాలో 4915 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో బంజరు భూములను గుర్తించారని. వీటిని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా వినియోగంలోనికి తెస్తామని. దీని కోసం ఈ సంవత్సరం కోటి 27 లక్షలా 74 వేలు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సోమశిల ప్రాజెక్టును 96 - 97 ఆర్థిక సంవత్సరాని కల్లా పూర్తి చేస్తామని నివేదికలోస్పష్ట పరిచారు. జిల్లాలో పక్కా గృహాల నిర్మాణ పథకం ప్రగతిని సాధించిందని. ఇప్పటికి 75.65 కోట్లతో 95,860 గృహాలు నిర్మించినట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఇంత వరకు 374 గృహాలు మాత్రమే పూర్తి చేశారన్న విజం మరుగున పరిచారు. జిల్లాలో ఇప్పటి

కొరవ 11 పేజీలో

మనసుకు చక్కిలిగిలి పెట్టిన సాహితీ సుమసౌరభాలు!

ఆ సాయంకాలం అక్కడ గాలి కూడా సాహితీ సుగంధాన్ని సంత రించుకొన్నది. హేమ హేమాల వంటి సాహితీ మూర్తులు కొలువు దీరిన ఆ సభ- సింహపురి ప్రజలు మరువలేని మధుర స్మృతిగా నిలిచి పోయింది. ఆకాశవాణి విజయ వాడ కేంద్రం డైరక్టరు నెల్లూరీయుడు డాక్టర్ రేవూరి అనంత పద్మనాభ రావు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు స్వేచ్ఛా విహంచి పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక సాహిత్య కదంబం కార్యక్రమానికి

11

తేది సాయంత్రం టౌన్‌హాల్ ఆసుకవొస్తే రాలనంత ఆసంతో కిటకిట లాడింది. ఎక్కడో స్టూడియొల్లో, రికార్డింగ్ థియేటర్లలో జరిపే కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తెచ్చి, విజయ వంతం చేసి ఒక మార్పుకు స్వీకారం చుట్టారు స్టేషన్ డైరక్టర్. సాహితీ వేత్త డాక్టర్ టిజివాడ గోపాలరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమానికి - సాహితీ అభిమాని, గుంటూరు రేంజి డిఐజి ఎకెఖాన్ అంద జేసిన శుభాశీస్సులు పసిడి జల్లులయ్యాయి. సాహిత్యాన్ని మృదుమధురంగా అలపించి ప్రజలకు చేరువ చేసే గాయకుడు ఎస్వీ బాల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథి కావడంతో వేదికకు పసిడి పళ్లెంలో నైవేద్యం పెడతా, తినడు కాబట్టి సామ్యానికి పెడతా అంటూ పాత భావాల పై తన కలం ఎక్కు పెట్టారు. కవితతో శస్త్ర చికిత్సలు చేసి సమాజాన్ని మారుస్తానంటూ; దస్తావేజులు తెప్పించండి... దస్త్ర భత్తు చెస్తానని ప్రేక్షకుల కరతాళ ధ్వనుల నిండుతనం చేకూరింది.

తొలుత వరంగల్ నుండి విచ్చేసిన దర్భశయనం శ్రీనివాస చార్య తాను వ్రాసిన మట్టి పాటల మనిషి కవితతో గళం విప్పారు. రైతు కష్టాన్ని పాలం... చిత్రనం... సైరెమిటి, అన్నీ చెబుతాయని రైతు హృదయాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ మల్లెమాల వేణుగోపాల రెడ్డి- కలం శ్రమ చేయనిది మనుగడ లేదంటూ దీపుడి ఆరగిస్తే... మధ్య ప్రకటించారు. నిజామాబాద్ నుంచి వచ్చిన వి.పి. చందన రావు మనం బాల్యాన్ని పోగొట్టు కొన్నవార్లం అంటూ నవ్వటానికి ఏడవ డానికి మొహమాటం; మొహమాటానికి బతికేస్తున్న వాళ్లమని వాస్తవాన్ని కళ్లకు కట్టారు. హైద్రాబాద్ కవయిత్రి శ్రీమతి వేదవతి మాకు కొంచెం వివేకం ఇవ్వండంటూ మృత్యువును వరించి స్వేచ్ఛామృతం పంచి పెట్టిన గతించిన ఎన్.జి.ది. చంద్రశేఖర్ ఆగసు 15 తెదియో... టివిలలో కవి సమ్మేళనాలకు పరమిత య్యిందన్నారు.

ఆచార్య బితవోలు రామబ్రహ్మం. పిన్నవాటి కవితంటూ వేమన పద్యాలను పోలిన పేరడీ చెప్పి అందర్నీ ఆకర్షించారు. పలుకు లందు పదాలలో బూతు... పేపర్లలోబూతు... బూతులన్ని కలయు పొంగు బూతో! నని చమత్కరించారు. వాగర్థిరవ కోటేశ్వర రావు బద్దెల కొకపారి సంక్రాంతి (ఎన్నికలప్పుడు మాత్రమే) కనపడు తుందన్నారు. పెచ్చు పెరిగి పోయిన టివి ఛానల్స్‌ను విమర్శిస్తూ కంటి పాపల్ని కాక చంటి పాపలను సైతం కబళిస్తున్నా యన్నారు. శతావధాని మారుగుల నాగఫణి శర్మ జయజయం స్వాతంత్ర్య సారమా అంటూ స్వాతంత్ర్య ఫలాన్ని భద్రంగా కాపాడు కోవలని హితవు చెప్పారు.

పని రచయిత పెరివెన్నెల సీతారామ శాస్త్రి కవిత సినిమా పాటను పోలి వుండగా, వెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్ కవిత సినిమాల్లోని అక్షింతను ఎత్తి చూపింది. మరో పని నటుడు కొన్నవిత్తుల రామలింగేశ్వర రావు గారి మైక మైకంలో రాజకీయ మైకాసురుల కవిత వస్త్రాల జల్లు కురిపించింది. ఈ పేరడీలోని సంస్కృత పదబంధాలు,

కొరవ 11 పేజీలో

పద్మనాభరావు గారి రసజ్ఞత అభినందనల కతీతమైనది!

వేనాటివారి కృతజ్ఞతాభివందనములు





తెలుగుతల్లి ముద్దుబిడ్డ

లక్ష్మీపార్వతి
నందమూరి తారకరాముని

ఆశీస్సులతో నన్ను నెల్లూరు జిల్లా
కేంద్రసహకార బ్యాంకు చేర్మన్‌గా
నియమించినందులకు

నా హృదయపూర్వక కృతజ్ఞతలు

మీరిచ్చిన ఈ బాధ్యత తెలుగుదేశం పార్టీకి,

అన్న, వదినలకుకీర్తి తెచ్చే విధంగా

బ్యాంకు ద్వారా, పార్టీ ద్వారా నెల్లూరు
జిల్లా రైతన్నలకు సేవచేస్తానని ప్రమాణం చేస్తున్నాను

చేర్మన్ పదవీ ఎన్నికలో నాకు అన్ని విధాలా
సహకరించిన స్నేహితుడు, మిత్రుడు,
సోదరుడు అయిన

శ్రీ ఎన్. ప్రసన్నకుమార్ రెడ్డి

నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు



మీ వేనాటి మునిరెడ్డి
చేర్మన్, జిల్లాకేంద్ర సహకారబ్యాంక్, నెల్లూరు

నెల్లూరు వుచ్చులు

విశ్వనీయుడు

జనార్ధనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి 21 తేది తిరుపతి మీదుగా వాకాడు వస్తారు; వరగలిలో, శ్రీ వై. జానకి రామరెడ్డి మాతృమూర్తి మృతికి సంతాపం తెల్పుతారు; 22 తేది నెల్లూరులో కాంగ్రెస్ ముఖ్యులతో ముచ్చట్లు; 23 తేది వెంకటగిరి పర్యటన. తిరిగి హైదరాబాదు ఎప్పుడు వెళ్లేది తెలియదు.

ఇఫ్కో ఫ్యాక్టరీ- అన్నీ రెడ!

శ్రీ పెళ్లకూరు రామచంద్రా రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా, పట్టుదలగా ప్రయత్నించి సాధించి తెచ్చిన ఇఫ్కో ఎరువుల ఫ్యాక్టరీకి ప్రాథమిక వసతులు, అనుమతులన్నీ సమకూరాయి. రాచర్లపాడులో భూసేకరణకు ఎర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పర్యావరణ సమస్యలు పరిష్కార మైనాయి. విద్యుత్ లభ్యత పై కంచనాలు అనుకూలంగా వచ్చాయి. ఇక ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయడమే మిగిలి వుంది. ఇఫ్కో దగ్గర బండ్ల కొద్ది రుబ్బు వుంది. అందువల్ల నిధుల కోసం వెతుకు లాడుకో నవసరం లేదు. వెయ్యి కోట్ల ఫ్యాక్టరీ; ప్రయత్నం పెళ్లకూరుదైనా, వరమిచ్చిన దేముడు ప్రధాని పివియే కదా? అందువల్ల ఆయనకు ఎప్పుడు తీరిక దొరికితే అప్పుడు శంకుస్థాపన జరిగి పోతుంది. ఆ మంచి రోజు కోసం ఎదురు చూద్దాం!

కావలి ఆర్డిఒ బదలీ- పీడ విరగడైంది!

కావలి ఆర్డిఒ శ్రీ కె. భాస్కర రావు బదలీ అయ్యారు. కరీంనగర్ నుంచి శ్రీ రఘునందన రావు వచ్చి జాయినైనారు. భాస్కర రావు గారి బదలీ కావలికి పెద్ద ఉపశమనం. ఆఫీసును చేపల మార్కెట్ కంటే హీనంగా తయారు చేసి భ్రష్టు పట్టించా రాయన. ఇఫ్కో ఎరువుల ఫ్యాక్టరీ భూములను అక్రమంగా మంత్రి ప్రసన్న కుమార రెడ్డికి కట్టబెట్టి, ఐదు కోట్ల ప్రభుత్వ ధనాన్ని పళ్లెంలో పెట్టి అందించిన తనను ఎవరేమి చేస్తారనే ధీమాతో ఇష్టా రాజ్యంగా ప్రవర్తించిన ఆ అధికారి అంత హఠాత్తుగా బదలీ కావడం విచిత్రమే.

కావలి డిఎస్పీ శ్రీ ఓబులమూర్తిని కూడా బదలీ చేశారు. తన కుమారుడి పోకిరి తనం, బాలాయి ప్రవర్తనలకు తాను శిక్ష ననుభవించారు ఓబుల మూర్తి.

పాలసొసైటీ ఎన్నిక

నెల్లూరు జిల్లా డైరీ సంఘం ఎన్నికలను వున్నట్టుండి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం 16 తేది ఉదయం నామినేషన్లు వేయాలి. ఒక గంట ముందుగా వాయిదా చెలిగ్రాం వచ్చింది. దినిఒ శ్రీ రవి ప్రకాశ్ అసలే తెలుగు బంట్రోతు కదా - దొరికిందే సందని నామినేషన్ల స్వీకరణకు తిరస్కరించారు.

ఈ సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకమైన విజయావకాశాలున్నాయి. విజయవాడ సురేష్ రెడ్డి ఏడారి నుంచి ఆది పనిగా తిరిగి ఓటర్లను మంచి చేసుకున్నారు. తెలుగు దేశం వాయకులు ఎంత గిసెట్టుకున్నా ఓటర్లలో పానుభూతి రాలేదు. ఓడి పోతామనే భయంతో ఎన్నికను వాయిదా వేయించేశారు.

అధికారాన్ని ఇంత విచ్చల విడిగా వాడుకొని దుర్మార్గం తెలుగు దేశంలో తప్ప మరెక్కడా చూడలేదు, చూడబోము. ఎంత కాలం పాగుతాయి ఈ ఆటలు?

సారథి గారు



జర్మోరైతు పత్రిక నిర్వహణలోనే తన జీవితమంతా గడిపి, అదే ధ్యాసలో మరణించిన తూపిలి పార్థసారథి గారు కన్ను మూసి రేపు 20 తేదితో పదిహేనేళ్లు పూర్తవుతాయి. ఆయన్ను సంస్మరిస్తూ ఆయన స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

- జర్మోరైతు కుటుంబం

నెలాఖరులో టిచర్ల లిస్ట్

వెయిటింగ్ లిస్టులో పెట్టి వున్న జిల్లా టిచర్ల జాబితాను నెలాఖరులో విడుదల చేసి, పోస్టింగులు ఇస్తారట.

టిచర్ల తొలి జాబితా అవక తవకలుగా, అక్రమాల మయంగా తయారు చేసి గబ్బు పట్టారు; కనీసం దీన్నయినా నిజాయితీగా రూపొందించి పరువు నిల్పుకోండి!

టౌన్‌లో ఆక్రమణలు రేపటి నుంచి తొలగింపు

నెల్లూరు టౌన్‌లో రోడ్లు దురాక్రమించి కట్టిన ఇళ్లు, అంగళ్లు తదితరాలను రేపటి నుంచి (19 తేది) తొలగించాలని అధికారులు నిర్ణయించారు. అయ్యప్ప గుడి నుంచి పెన్న బ్రిడ్జి వరకు రోడ్డుకు రెండు ప్రక్కలా క్లియర్ చేస్తారట. పోలీసు, రెవిన్యూ, మునిసిపల్ అధికారులు కలిసి ఈ పూవాయజ్ఞం నిర్వహిస్తారు. రచ్చ రేగిపోతుందేమో నండి!

ఆడిటర్ దశయ్య పేరుతో విరాళం

నెల్లూరులో నిర్మాణంలో వున్న బ్లడ్ బ్యాంక్‌కు స్వర్గీయ ఆడిటర్ దశరథ రామరెడ్డి చారిటబుల్ ట్రస్టు నుంచి లక్ష రూపాయల విరాళం ఇవ్వాలని తీర్మానించారు. ట్రస్టు నిర్వాహకుడు శ్రీ పివి రమణారెడ్డి ఈ మేరకు చెక్కును కలెక్టర్ గారికి అందజేశారు.

తన స్వార్జితం ఇటువంటి మానవీయ కార్యక్రమానికి వుపయోగ పడుతున్నందుకు దశయ్య ఆత్మ ఎంతగా సంతోషిస్తుందో!

కోర్టుల బాయ్‌కాట్

న్యాయ పంచాయితీల ఏర్పాటుకు నిరసనగా నెల్లూరు న్యాయవాదులు జరుపుతున్న సమ్మె కొనసాగుతూనే వుంది. ఆగస్ట్ 30 తేది వరకు కోర్టులను బాయ్‌కాట్ చేయాలని వారు తీర్మానించారు. బెయిల్ పిటిషన్లు సైతం వాదించ రాదని నిర్ణయించారు.

కేసుల్లో ఇరుక్కున్న వారు మీ సమ్మె మూలాన చచ్చిపోతున్నారండీ బాబూ!

మోర్ల ఆనందరావు మరణం

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ మోర్ల ఆనంద రావు (48) 11 తేది మద్రాసు ఆస్పత్రిలో మరణించారు. చాలా కాలం నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుండి నారాయన.

ఆనందరావు కాంగ్రెస్ భక్తుడు. 1985 లో రాజీవ్ గాంధి చేసిన టిక్కెట్ల ప్రయోగంలో పూహించని రీతిలో అల్లూరు సీటుకు పోటి చేశారు. ఓడిపోయినా, రాజకీయాలలో యాక్టివ్‌గానే వుండేవారు. అల్లూరు మాజీ ఎమ్మెల్యే శ్రీ విష్ణుకు ముఖ్య అనుచరుడు. భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

ఆనంద రావు కుటుంబానికి మా సంతాపం!

వరగలి మరణం

వరగలి పెద్ద రైతు, వేమారెడ్డి రాజ్యంలో రక్తపాత రహిత విప్లవం తెచ్చి జనానికి స్వేచ్ఛ ప్రసాదించిన వీరుడు, సామ్యుడు, శాంత స్వభావి శ్రీ వై. జానకి రామరెడ్డి తల్లి రంగనాయకమ్మ 16 తేది మధ్యాహ్నం మద్రాసులో మరణించారు. ఆమె వయస్సు 75 సంవత్సరాలు. జానకి రామరెడ్డితో పాటు ఇద్దరు కుమార్తెలున్నారు.

జానకయ్యకు మా పానుభూతి.

లారీ ప్రమాదంలో నలుగురి చావు

నెల్లూరు శివార్లలోని బాలాజి స్టీల్స్ ఎదురుగా ఒక లారీ బోల్తా పడి నలుగురు దుర్మరణం పాలైనారు. బెంగుళూరు నుంచి వస్తుండిందట లారీ. అంతకు పదిహేను నిముషాల క్రితమే తిక్కవరప్పాడు దగ్గర కొందరు గ్రామస్తులు వెల్లూరు రావడానికి ఈ లారీ ఎక్కారు. బాలాజి స్టీల్స్ దగ్గరకు వచ్చేసరికి ఫైరు పగిలి పోయి ఆదుపు తప్పి, చెట్టును గ్రుద్దుకొని తలక్రిందులై పోయింది లారీ! చెట్టు విరిగి పైన పడడంతో లారీలో వుండిన నలుగురు వ్యక్తులు నలిగి పోయారు. 8 మందికి గాయాలు తగిలాయి.

బాలాజి స్టీల్స్ దగ్గర ఫ్యాక్టరీలోని చెత్తా చెదారం రోడ్డుకు రెండు ప్రక్కలా పోయడంతో, రోడ్డు మూసుక పోతున్నది. నీళ్లు నిల్చి పోయి గుంటలు పడిపోయింది. అందువల్లే అక్కడ తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ మధ్య నాగపూరుకు చెందిన ఒక వ్యాను రోడ్డు దిగే వసతి లేక లారీకి ఢీకొని నలుగురు చనిపోయారు. ఇప్పుడీ ప్రమాదం. ఫ్యాక్టరీ నిర్వాహకులు ఆ చెత్తను తొలగించి రోడ్డును విశాలం చేయకుంటే ఇటువంటి చావులు సర్వ సాధరణమై పోతాయి.

టపాసులు పేలి కారు దగ్ధం

సంతపేట, నాలుగుకాళ్ల మండపం దగ్గర 17 తేది రాత్రి 7 గంటల సమయంలో ఒక అంబాసిడర్ కారు తగుల బడిపోయింది. జగదేవి పేటకు చెందిన కొందరు టపాసులు, పెట్టు కారులో పెట్టుకొని వెళ్తుండి నారట. కారులో వుండిన ఒకరు ఏమరు పాటున బీడీ వెల్గించడంతో ఆ టపాసులు ఒక్కసారిగా అంటుకున్నాయి. ధమ ధమ శబ్దాలతో ఆ ప్రాంత మంతా మార్మోగి పోయింది. కారు పూర్తిగా తగుల బడింది. డ్రైవరుకు స్వల్ప గాయాలు; లోపలుండిన ఏడుకొండలు అనే వ్యక్తి చావు బ్రతుకుల మధ్య ఆస్పత్రిలో వున్నారు.

నిప్పుతో చెలగాట మంటే ఇది కదా?

ఆర్.సి. నం. 62/95 తేది: 16.8.95

గ్రామపంచాయితీ కార్యాలయము, పాదలకూరు

వేలము నోటీసు


పాదలకూరు గ్రామ పంచాయితీ యొక్క ఈ క్రింది వివరములు ప్రకారము 1995 - 96 సంవత్సరమునకు జరుపబడును. చెరువులలోని చేపల వేలముల 30.8.95 తేది బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుపబడును. డిపాజిట్టు చెల్లించి పాల్వొన్ని సర్టిఫికేటుతో వేలములో పాల్గొన వలెను. మిగతా వివరములు పంచాయితీ కార్యాలయములో తెలుసుకొన వచ్చును. పాల్వొన్ని రూ.10,000/-

ప.నం.	వివరములు	డిపాజిట్టు
1.	చిట్టిపల్లి చెరువులో చేపలు పట్టుకొను హక్కు 30.6.96 తేది వరకు	రూ. 200.00
2.	పాదలకూరు చెరువులో చేపలు పట్టుకొను హక్కు, తేది: 30.6.96 వరకు	రూ. 200.00

పి.నాగరాజారావు
కార్యనిర్వహణాధికారి,
పాదలకూరు గ్రామపంచాయితీ

S.V.S. Marriage Links
22/24, Near Ramamandiram
Balaji Nagar, NELLORE -2.
మదరాసులోని తెలుగువారి సౌకర్యం కొరకు మా బ్రాంచి ప్రారంభించినాము. వివాహ సంబంధములు కొరకు సంప్రదించండి.
Smt. M. Amruthavalli
S.V.S. Marriage Links
32C MIG Flats
Thiruvanmiyur,
MADRAS - 600 041.

ఇల్లుఅమ్మబడును
నెల్లూరు పట్టణములో బాలాజి నగర్‌లో సుమారు 48 అంకణముల స్థలములో కట్టబడిన ఇల్లు అమ్మబడును.
వివరములకు
వి. సత్యనారాయణ
31-74, 16వ అథరోడ్డు
బాలాజినగర్, నెల్లూరు -2.


PHILIPS
టి.వి.లు, రేడియోలు, స్టీరియోలు,
ఎలక్ట్రిక్ కుక్కర్‌లు, ఓవన్‌లు, మిక్సీలు

అథరైజ్డ్ డీలర్లు
SS పాయింట్
ట్రంకురోడ్డు, నెల్లూరు

రైతులకు వరప్రసాదం
ఎంతలోతునుంచైనా నీటిని తోడే సామర్థ్యం గల మోనార్క్ సబ్‌మెర్సిబుల్ ... ఆర్డరు బుక్ చేసిన వెంటనే తెలివరీ ఇవ్వబడును.
అథరైజ్డ్ డీలర్లు
వినయ్ ఏజెన్సీస్
25/590, స్ట్రీట్ నం. 8, లేకవ్యూ కాలని, పాదలకూరురోడ్డు
నెల్లూరు - 524 004. ఫోన్: 28877



నెల్లూరు జిల్లా పెయింటర్స్ యూనియన్ ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తున్న పెయింటర్ ఎం. యతిరాజులు. అధ్యక్షుడు పళని, వి.వి. రమణయ్య, షేక్ అబ్దుల్లా చిత్రంలో వున్నారు.

సణుగుడు

* ఈ యువ నాయకులను కాంగ్రెస్ ఇంకెంతకాలం భరిస్తుంది?

* మోమిడి ద్రౌపదీ వస్త్రాపహరణం- ఎంత రాజకీయమైనా ఇంత దిగజారుడా?

డోలేంద్ర

నైనా సాన్నాని పరమ కిరాతకంగా చంపిన సుశీల్ శర్మ పుణ్యమా అని దేశమంతా యూత్ కాంగ్రెస్ గబ్బు పట్టిపోయింది. ఆ పేరు చెప్తేనే జనం ఎగతాళిగా మాట్లాడే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ స్థితిలో యువ కాంగ్రెస్ నాయకులు ఎంత జాగ్రత్తగా మనలు కోవాలి? ఎంత సంయమనంతో వ్యవహరించాలి? ఎంత నిజాయితీగా మెలగాలి? ఎంత చిత్తశుద్ధితో పనిచేయాలి? కానీ వారెంత అసభ్యంగా, అసహ్యంగా, అనాగరికంగా వ్యవహరిస్తున్నారు?

ఆర్టిసి, విద్యుత్ ఛార్జిల పెంపుకు నిరసనగా పిసిసి పిలుపు మేరకు నెల్లూరులో గత మూడు నాలుగు రోజులుగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, యువ కాంగ్రెస్ నాయకులమని ఛాటి ప్రదర్శిస్తూ తిరిగే జలాయిల వికృత స్వరూపాన్ని బట్ట బయలు చేశాయి. ఎక్కడో ఢిల్లీలో వుండే సుశీల్ శర్మ వంటి వారికి మానస పుత్రులనదగిన ఘనులు దేశమంతా చెద పురుగుల వలె వ్యాపించి వున్నారన్న నిజాన్ని రుజువు చేస్తున్నాయి ఈ సంఘటనలు.

ఏరికి పార్టీ పట్ల చిత్తశుద్ధి లేదు; ప్రజల సమస్యల పట్ల అంకిత భావం లేదు; నాయకుల పట్ల, పెద్దల పట్ల గౌరవ భావాలు లేవు; ఒక్కరిలోనూ సభ్యతా, సంస్కారాలు అసలే లేవు; పది మందితో ఎట్లా మెలగాలో తెలియదు; వారికి తెలిసిందల్లా రాజకీయాన్ని అడ్డం పెట్టుకొని బ్రతకే లౌక్యం; పది మంది పోకిరీ పిల్లలను వెంట వేసుకొని జలాయిగా తిరగడం; సైలిచ్చే నాయకుడికి జిందాబాద్‌లు కొట్టి, అతడి ప్రత్యర్థుల పై సందు దొరికి నప్పుడు రాళ్లు విసిరి చొక్కాలు ఎగరేసి పోజులు కొట్టడం. యువ కాంగ్రెస్ అంటేనే జనం అసహ్యించు కునేటట్లు ప్రవర్తిస్తున్నారీ ప్రబుద్ధులు.

16 తేది కలెక్టరేట్ దగ్గర, 17 తేది ఆత్మకూరు బస్టాండు దగ్గర జరిగిన రెండు దుర్ఘటనలు ఋజువుండివే!

కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అనబడే పిల్లకాంగ్రెసోడ్ని కలెక్టరేట్ దగ్గర అసభ్యంగా ప్రవర్తించి, కాంగ్రెస్ పరువు తీస్తే; పి. సునీల్ కుమార్ రెడ్డి ఆత్మకూరు బస్టాండు దగ్గర అల్లూరు మాజీ ఎమ్మెల్యే విష్ణు పట్ల ఆకతాయిగా వ్యవహరించి భ్రష్టు పట్టారు. ఆయన తన శిబిర నిర్వహణ దాతల మెహర్బానికి అసలు సంగతి మర్చిపోయి జిందాబాద్‌లు, డొనేడొనేలతో వెకిలిగా ప్రవర్తిస్తే; ఈయన నడిరోడ్లో సభ్యతా సంస్కారాలు మర్చిపోయి మాట్లాడి అందరి పరువూ తీశారు.

ఒక్కొక్క యువ కాంగ్రెస్ నేతకు ఒక్కొక్క పోకడుంది. తాము చేసే అల్లరి, చిల్లర పనులన్నింటికీ వారి మద్దతు లభిస్తుండడంతో వీరు మరీ రెచ్చిపోతున్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పెద్దలు ఐటువంటి ఆకతాయి చేష్టలను సమర్థించడం ద్వారా తామెంత తప్పు చేస్తున్నామో, సంస్థెంత అపకారం చేస్తున్నామో, ఇనంలో తామెంత చులకనై పోతున్నామో గ్రహించడం లేదు. ఈ వారంలో టౌన్‌లో ఐదు మంది యువ నాయకులు ఐదు శిబిరాలుగా ఆర్టిసి రేట్ల నిరసన నిర్వహించారు. ఎవరి కుంపటి వారిది; ఎవరి దండకాలు వారివి! జిల్లాలో దిసిసి అనేది ఒకటి వుందని, ప్రతిపక్షంలో తమ ప్రవర్తనను ప్రజలు చాలా ఆసక్తిగా గమనిస్తున్నారని, తమ వ్యక్తిగత ప్రతిష్ట ప్రాపకాల కోసం తాము చేస్తున్న అల్లరి పనులు కాంగ్రెస్‌కు నష్టం కల్గిస్తాయని వీరు అర్థం చేసుకోవడం లేదు. ఐటువంటి వారిని ఆయా పెద్దలు ఎందుకు నివారించరు? కాంగ్రెస్ పార్టీ ఐటువంటి వారిని ఇంకెంత కాలం భరించాలి? ఎందుకు భరించాలి? కాంగ్రెస్ నాయకులందరూ సత్వరం ఆలోచించ వలసిన విషయమిది!

* * *

మారే కాలంతో తామూ మారగల్గినప్పుడే ఎవరైనా మనుగడ. కాలానికి, కాలానుగుణ పరిస్థితులకు ఎదురీది ఎల్లకాలం ప్రతికి పోగల మనుకోవడం అజ్ఞాన మౌతుంది. గ్రామీణ సాంఘిక వ్యవస్థలో ఒకప్పుడు హ్యూతల్ భావ నియంత్రత్వం చలామణి అయిన మాట నిజమే. ఆర్థిక స్థితితోనే, అభిమానం పెంచుకొని, అధికారం ప్రయోగించే కొందరు భూస్వాములు ఆ పెత్తందారీ పోకడలను నిలబెట్టు కోగల్గిన మాట నిజమే. కానీ ఆ భూస్వాములు సైతం పరిస్థితులు ప్రతికూలించి నప్పుడు, ప్రజలలో చైతన్యం వచ్చినప్పుడు, తమ నియంత్రత్వం పట్ల నిరసన పెల్లుబికినప్పుడు జ్ఞానోదయం తెచ్చుకొని, తదను గుణంగా ప్రవర్తించ గల్గినప్పుడే మనుగడ సాగించ గల్గుతారు. లోకం మారినా మేము మారమని భీష్మించుకొని కూర్చుంటే, దాని దుష్ఫలితాలు దారుణంగా వుంటాయి.

వరగలి సామ్రాజ్యానికి ఒకప్పుడు వేమారెడ్డి కుటుంబం మకుటం లేని మహారాజులు. ఎన్నో తరాల నుంచి వారు చెప్పింది వేదంగా, చేసింది శాసనంగా చలామణి అవుతున్నది ఆ నాలుగైదు వూర్లలో. అది మంచి తనమో, తల ఎత్తితే క్రిందకు దించి వేయగల్గిన చాకచక్యమో తెలియదు కాని, నిన్న మొన్నటి వరకు అక్కడ వారే రాజులు; ఎదురు చెప్పేవారు లేరు. కారణాలెమైనా కాని, ఇప్పుడా పరిస్థితి తల క్రిందులైంది. కుటుంబంలోనే తిరుగుబాట్లు తలెత్తాయి. గ్రామాలు రెండుగా విడిపోయాయి. ఏక కుటుంబపు అధికారాన్ని, అహంకారాన్ని జనం తిరస్కరిస్తున్నారు. బ్యాలెట్ పేపరు ఎట్లుంటుందో, ఓటు ఎట్లా వేయాలో తెలియని ఆ గ్రామీణులు ఆ కుటుంబ సభ్యుడ్నే పంచాయితీ వార్డులోనూ ఓడించారు; తమ స్వేచ్ఛను చాటుకున్నారు.

వేమారెడ్డి రామచంద్రా రెడ్డి గారు ఈ మార్పును సరైన రీతిలో గుర్తించ లేకపోతున్నారు; అవగాహన చేసుకోలేక పోతున్నారు. ఏ మాత్రం లోకం తీరు అర్థం చేసుకో గల్గినా ఆయనింకా ఆ పాత రోజుల పెత్తందారీ వైఖరిని పట్టుకొని వూగులాడి వుండేవారు కాదు.

వారం రోజుల క్రితం, మోమిడి గ్రామంలో కె. ప్రసూనమ్మ అనే రైతు కుటుంబీకురాలిని గ్రామంలోని బస్టాండ్‌లో, అందరూ చూస్తుండగా కొందరు ఆడవార్లు పైనబడి చీరపిప్పి పారేసి, ఆ బొట్టు తొలిచి అవమానించారట. ప్రసూనమ్మ అరవయ్యేళ్ల వయస్సు కల్గిన సంపార పక్షం మహిళ; వృద్ధురాలు. ఆమెకు, రామచంద్రారెడ్డిగారి కుటుంబానికి చాలా కాలం నుంచి వైరం వుంది. కానీ తోడు ఎవ్వరూ లేకపోవడంతో ఇన్నాళ్లు సహించి వుండిందట. ఇటీవలి పరిణామాలలో గ్రామంలో కొందరు తనతో కలిసి రావడంతో ఆమె తన వ్యతిరేకతను పబ్లిక్‌గా వ్యక్తం చేసింది. అందుకు శిక్షగా ఆమె కుటుంబపు మాగాణులకు నీళ్ళు పారకుండా చేసి, బీడు పెట్టించారట. నీళ్లు కట్టడానికి వెళ్లే సేద్యగాళ్ల చీపులు పగిలి పోతున్నాయి. తనకు అన్యాయం జరుగుతుందని, రక్షించమని ఆమె మొన్న కోటకు వచ్చిన లక్ష్మిపార్వతికి మొర పెట్టుకున్నారు. ఈ నేరానికి శిక్ష - ఈ ద్రౌపదీ వస్త్రాపహరణం సీమ.

ఆటవికంగా, అనాగరికంగా లేదా ఈ దుర్మార్గం! ఒక మహిళను గుర్తల్చి అవమానించడం ఘనత అవుతుందా? బల ప్రదర్శనగా భావింప బడుతుందా? సభ్యత, సంస్కారం కల్గిన వారు చేయవలసిన పనేనా ఇది? ఎంత రాజకీయమైనా ఇంత దిగజారుడా?

రామచంద్రారెడ్డిగారికి తెలిసి జరిగిందో, తెలియక జరిగిందో; ఆయన చెప్పి చేయించాడో లేక అనుచరులు అతిగా ప్రవర్తించారో మనం నిర్ధారించ లేము కాని, తన వారి ద్వారా తన గ్రామంలో ఒక మహిళకు అవమానం జరగడం ఆయనకే అవమానం. రాజకీయ కక్షలు ఎట్లున్నా, ఈ అసభ్య ప్రవర్తనకు ఆమెకు క్షమాపణ చెప్పడం కనీస పాటి మర్యాదౌతుంది. రాజకీయ నైరాలు, పోరాటాలు రాజకీయంగా వుంటేనే హుందాతనం!

వరగలి రాజ్యపు రాజరికానికి రోజులు చెల్లి పోయాయి. అధికారం, అహంకారం దాన్ని తిరిగి ప్రభవింప జేయలేవు; అభిమానం, ఆత్మీయతతో జనానికి చేరువ కాగల్గితేనే భవిష్యత్తు. ఈ నిజం గ్రహించ కుంటే పూలమ్మిన చేట కొట్టలమ్మ వలసిన దుర్గతి సంప్రాప్తించినా ఆశ్చర్య పడనవసరం లేదు. నిజాం వంటి బలోపేతుడు రజకార్ల వంటి రాక్షస మూకను ప్రయోగించి కూడా ఒక్క గ్రామంలో ఒక్క మనిషి అభిమానానికి పాత్రుడు కాలేక పోయాడు, మనమనగా ఎంత?

జిల్లావార్తలు

8 పేజీ కొరవ

కొంటే కృష్ణారెడ్డి విజయం సాధించారు. ఓటమి భయంతో ముసునూరు, సర్వాయ పాళెంలో ఎన్నికను ఆపేందుకు స్టే తెచ్చారని ఇది ఓటమి కన్నా హీనమన్నారు. సభలో మునిసిపల్ ఛైర్ పర్సన్ చలంచర్ల దేవసేన, వైస్ ఛైర్మన్ గ్రంధి యానాది శెట్టి, సొసైటి అధ్యక్షులు మునెయ్య, కృష్ణారెడ్డి, బక్కంపూడి శ్రీహరి పాల్గొన్నారు.

పొంగిప్రవహిస్తున్న వడ్డిపల్లిలో నాటుసారా!

రైల్లలో తాగి పడిపోయి వున్న వారి వద్ద నుంచి బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం, వాటిని రహస్యంగా అమ్ము కోవడమనే అంశాన్ని ఈ మధ్య ఎక్సైజ్ శాఖ విధుల్లో కొత్తగా చేర్చుకున్నారు. నాటు సారా స్థావరాలను కనుగొని వాటి పై దాడి చేసి విధిని వారు మర్చి పోయారు. దీని మూలం గానే పలు చోట్ల నాటు సారా గుమగుమ లాడుతూ తయారవు తున్నది. డక్కిలి మండలం వడ్డిపల్లిలో యథేచ్ఛగా నాటు సారా కాస్తున్నారు. క్వార్టర్లో ఈ సారాను డక్కిలి, రాపూరు మండలాల్లోని ప్రతి గ్రామంలో బహిరంగంగా విక్రయిస్తున్నారు. చిన్ రేటుకు సారా దొరుకు తుండడంతో మందు బాబులు కడుపు నిండా తాగి ఖుషి చేస్తుంటే; రాపూరు ఎక్సైజ్ పోలీసులు నిద్ర మత్తులో వున్నారు.

గూడూరులో రక్షా బంధన్

ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం తరపున బ్రహ్మ కుమారీలు సావిత్రి, లక్ష్మి, శ్రీదేవి నేతృత్వంలో రక్షా బంధన్ పర్వదినం గూడూరులో జరిపారు. స్టేట్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, అర్బన్ బ్యాంకు, బార్ అసోసియేషన్, మునిసిపల్ కార్యాలయ సిబ్బందికి రాఖీలు కట్టారు. పండుగ ప్రాముఖ్యతను తెల్పి వారిలోని చెడు గుణాలను తమకు దానంగా స్వీకరించారు బ్రహ్మకుమారులు.

కావలి పెయింటర్స్ అసోసియేషన్

200 మంది సభ్యులుగా గల కావలి పెయింటర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఐటివల జరిగాయి. అధ్యక్షునిగా షేక్ అబ్దుల్లా, ఉపాధ్యక్షునిగా షేక్ అమీర్, కార్యదర్శిగా పి. ఈశ్వర్ వికల్, సహ కార్యదర్శిగా పి. కోటయ్య, కోశాధికారిగా షేక్ బాదుల్లాను ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యుల్లో ఎన్. శ్రీనివాసులు, ఎం. మస్తాన్, పి. ఖాన్, కె. సుధాకర రెడ్డి, ఎం. రమణయ్య, షేక్ బాదుల్లా, పి. సిద్ధయ్య, వి. రమణయ్య, షేక్ చిన మస్తాన్ వున్నారు. సంఘం అభివృద్ధిని కాంక్షిస్తూ వెంకటేశ్వర థియేటర్ యజమాని కె. మల్లారెడ్డి 1,116 రూపాయలు కానుకగా ఇచ్చి ప్రోత్సహించినట్లు కార్యవర్గం తెలియ జేసింది.

కోడూరులో ఆగస్టు 15

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోడూరు గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు పి. జనార్దన రెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. పంచాయితీ ఇ.ఒ. పి.వి. చలపతి రావు పతాకా విష్కరణ చేసారు. ప్రజా సంక్షేమ సమితి కార్యదర్శి వల్లూరు మాధవ రావు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న బాల బాలికలకు ప్రధానో పాధ్యాయుడు వి. శ్రీనివాస రావు స్వీట్లు పంపిణీ చేశారు.

గూడ్రెలు

2 పేజీ కొరవ

రూపాయలకు మించి పెట్టుబడి పెట్టలేని చిన్న ఇన్వెస్టర్లు మాత్రమే మ్యుచ్యువల్ ఫండ్స్‌ను ఎంపిక చేసుకోవడం మంచిది. 20 వేల వరకు స్వంతంగా పెట్టుబడి పెట్టగల్గిన వారు తమకు తాముగా నేరుగా షేర్లు కొనుగోలు చేయడం లాభదాయకం. ఈ మధ్య కాలంలో ఒక్క కొత్తరి బ్లూచిప్ తప్ప మరే మ్యుచ్యువల్ ఫండ్ ధర కూడా స్థిరంగా లేదు. వారు మాత్రం రు. 15 ల ధరలో నిలకడగా నిలబెట్ట గల్గుతున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలకులు	
9672	5,000/-
9674	5,200/-
ఐ.ఆర్. 20	3,600/-
సున్నాలు	3,500/-

పంచాంగం

ఆగస్ట్ తిథులు

శ్రావణ బహుళ

తే 19 శని నవమి రా.గ. 12.02 వ

తే 20 ఆది దశమి రా.గ. 2.02 వ

తే 21 సోమ ఏకాదశి రా.గ. 4.00 వ

తే 22 మంగళ ద్వాదశిరా.గ. 5.58 వ

తే 23 బుధ త్రయోదశి పూర్తిగ

తే 24 గురు త్రయోదశి ఉ.గ. 7.05 వ

తే 25 శుక్ర చతుర్దశి ఉ.గ. 8.54 వ

వ్యాయంపాకుల శ్రీనివాసులు

నర్సుల ఇష్టారాజ్యం * నాటుసారా ప్రవాహం

గూడూరు ప్రభుత్వాసుపత్రిలో నర్సులది ఇష్టారాజ్యంగా వుంది. ప్రసవానికి వైద్యుడు ఎవరూ అసుపత్రి గూర్చి పట్టించుకోకపోవడంతో వీరి డాబు, దర్పానికి రోగులు హడలి చస్తున్నారు. ఆసుపత్రిలో కాలు పెట్టింది మొదలు బయటకు వెళ్లే లోపల రోగుల జేబుల్లో వున్న పాకెట్, పరకలను ఏదో ఒక రూపంలో వర్కమ్మలు తమ స్వంతం చేసు కొంటున్నారు. 11 తేది చెన్నూరు గ్రామస్తురు ఎన్. విజయ కుమార్ పార్టియా ఆపరేషన్ చేయించు కొనేందుకు ఆసుపత్రిలో చేరారు. మామూలు ఇవ్వనిదే బెడ్ ఇవ్వమని ఒక నర్స్ మొండి కేసిందట. ఆ నిరుపేద 20 రూపాయలు ఇచ్చిందాకా బెడ్‌ను కేటాయించ లేదామె. మత్తు ఎక్కించను వచ్చిన మరో నర్సు తన మామూలు ఇవ్వనిదే ఇంజక్షన్ ఇవ్వనని మొండి కేసిందట. కేసుషీట్ మాత పేరు వ్రాయను మరో నర్స్. ఆపరేషన్‌కు అవసరమైన మందుల కోసమని మరో నర్స్ జేబుల్లో వున్న మిగతా రబ్బులు కొట్టేసి సరికి మత్తు ఇవ్వక ముందే మూర్ఛ పోవడం విజయ కుమార్ వంతయ్యిందట; అదే విధంగా చెన్నూరు నుంచి వచ్చిన నిరుపేదలైన ముసలి దంపతులకు మందులు ఇస్తామని 50 రూపాయలు ఈ ఆసుపత్రిలోని నర్సులు కొట్టేశారట. పూట గడవని నిరుపేదలను నల్లుల్లా మామూళ్ల పేరుతో పీల్చి పిప్పి చేయడం దారుణం. జిల్లా వైద్య శాఖాధికారి ఈ వ్యవహారాన్ని పట్టించు కోకపోతే ఎలా? ఆగస్టు 15 ఉత్తమ పురస్కారం తీసుకొంటు సరిపోదండి బి.సి. నారాయణ గారూ ఒకసారి గూడూరు వెళ్లి ఆసుపత్రిని చూసి రండి సార్!

విద్యార్థి కోపానికి పాఠశాల ఆహుతి!

[illegible] కొంటు కుర్రవాడని, ఉపాధ్యాయుడు వారించడంతో సరికి కోపంతో రగిలిపోయాడు. తాను చదువుకొనే పాఠశాలనే నిప్పంటించి తన కసిని తీర్చుకున్నాడు. ఈ సంఘటన కావలి టౌన్ వెంగళ రావు నగర్‌లో జరిగింది. పాటి శ్రీరాములు మునిసిపల్ హైస్కూల్‌లో 10 తరగతి చదివే రమేష్ అనే విద్యార్థి ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడు. ఇంగ్లీషు మాస్టారు కొట్టారన్న కోపంతో కిరోసిన్ పోసి పాఠశాల తగుల బెట్టినట్లు ఆ విద్యార్థి ఒప్పుకున్నాడు. గతంలో ఈ విద్యార్థి మాస్టార్లు దండించి నప్పుడల్లా రిజిష్టరు చించి వేయడం, రికార్డులు అంటించి వేయడం వంటి కొంటె పనులు చేసే

జిల్లావార్తలు

వాడని ఉపాధ్యాయుల ఫిర్యాదు. గత అరు సంవత్సరాల నుండి ఈ పాఠశాలకు రేకులు వేయాలని స్థానిక ప్రజలు మొత్తు కుంటున్నా మునిసి పాలిటీ పట్టించుకోక పోవడం పట్ల స్వాతంత్ర్య దినోత్సవం నాడు పాఠశాల విద్యార్థులు, ఆ ప్రాంత ప్రజలు, అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి ఈ విషయమై వినతి పత్రం సమర్పించారు. సంఘటనకు కారకుడైన విద్యార్థి పై టూటౌన్ ఇన్స్‌పెక్టర్ [illegible] రావు కేసు నమోదు చేసి తిరుపతిలోని బాల నేరస్థుల శిక్షణా కేంద్రానికి తరలించారు.

కావలి దేశం నాయకులకు కలికి హితవు!

అధికారంలోకి రావడంతోనే పద్దు మీరి దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. నాయకులు వ్యక్తిత్వంతో నడచు కోవాలి; అధికార మాలుం చలాయిస్తే అభాసు పాలవు తారని దేశం నాయకులకు కావలి ఎమ్మెల్యే కలికి యానాది రెడ్డి హితవు చెప్పారు. కావలి సొసైటీకి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అభినందన సమావేశంలో మాట్లాడా రాయన. కావలికి నేను చేయగలినదంతా చేశాను. బొందిలో ప్రాణమున్నంత వరకు చేస్తాను. కొందరు దేశం నాయకులు నేనేమీ చేయరమే లేదని విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారు. వీరంతా అధికారం వచ్చినప్పుడు పులులు గాను, అధికారం లేనప్పుడు పిల్లులుగాను ప్రవర్తి స్తుంటారని విమర్శించారు. ఈ నాయకులంతా నిన్నటి వరకు తన గడప దగ్గర వున్నవారేనని, ఏదో ఒక నాడు తిరిగి తన గడప దగ్గరకు రాక తప్పదన్నారాయన. మత్స్య కారులను అభివృద్ధి పరచాలనే సదుద్దేశ్యంతోనే కావలి సొసైటికి మునెయ్యను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. అన్నవరం సొసైటీలో తెలుగు దేశం పార్టీ వారు 400 మందిని ఓటర్లుగా చేర్పించు

కొరవ 7 పేజీలో

రోడ్డులేకున్నా బిల్లుమాత్రం పాసైంది!

వర్షించే వారు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చోబెట్టి ఏమన్నట్లు పనులు చేయకుండానే బిల్లులిచ్చే పంచాయితీ రాజ్ శాఖ అధికారు లున్నప్పుడు ఏ కాంట్రాక్టర్ పని చేస్తాడు చెప్పండి? రాపూరు మండలంలోని కోలూరుపాడు గ్రామానికి రోడ్డు వేసేందుకు మూడు సంవత్సరాల క్రితమే నిధులు మంజూ రయ్యాయి. మూడు కిలో మీటర్లు వేయాల్సిన రోడ్డును ఒక కిలో మీటర్ మాత్రమే వేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకొని అధికారులకు మామూళ్లు ఇచ్చివేసి బిల్లులు కూడా పాస్ చేయించు కున్నారు. రోడ్డు సదుపాయం లేని గ్రామస్థులు కర్రతమ్మ చెట్ల మాటున, పొలాల గుండా రాపూరుకు కాలి నడకన వస్తున్నారు. వర్షాకాలంలో వీరి బాధను వర్ణించను మాటలు చాలవు. జిల్లా పరిషత్ ఛైర్మన్ నాగభూషణమ్మ గారు ఒకసారి ఈ గ్రామానికి స్వయంగా వెళ్లి వస్తే బాగుంటుంది.

పిల్లల్ని హింసించి సందేశమా?

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులచే భారీ ప్రదర్శన చేయించడంలో అత్యుత్సాహం చూపించిన కావలి రెవిన్యూ అధికారులకు పిల్లల అవసరాలు తీర్చాలన్న కనీస ఆలోచన లేకుండా పోయింది. పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ముగించుకొన్న విద్యార్థిని, విద్యార్థులతో టౌన్‌లో ఒక ప్రదర్శన చేయించి కొత్త ఆర్డీవో సందేశం విన్పించ వలయాలని రెవిన్యూ అధికారులు తల పోసారు. ప్రదర్శన విషయం పోలీసులకు కూడా ముందుగా తెలియ జేయక పోవడంతో పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఈ హడావుడిలో ప్రదర్శన చూడడానికి వచ్చిన ఒక విద్యార్థిని ఓవర్ బ్రిడ్డి వద్ద లారీ ఢీ కొనడంతో కలకలం రేగిపోయింది. చివరకు 12 గంటల ప్రాంతంలో ఎండలో ఆర్డీవో ఆఫీసు చేరుకొన్న పిల్లలకు త్రాగడానికి నీళ్లు గాని, నిలబడడానికి షామియానాలు గాని వేయలేదు. పాపం పసిపిల్లలు ఆ ఎండలోనే ఆర్డీవో చెప్పిన ఆర్డం కాని ఉపన్యాసం వినవలసి వచ్చింది. పిల్లలను స్వాతంత్ర్య దినోత్సం రోజే హింసించాలన్న ఆలోచన వచ్చిన ఆ అధికారి ఎవరండీ బాబూ!

ఆర్.ఓ.సి.నెం. 104/95 16.8.95తేది

అల్లూరు గ్రామపంచాయితీ కార్యాలయము: నెల్లూరు జిల్లా

వేలము మరియు టెండరు ప్రకటన

నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, అల్లూరు గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి గారిచే గాని లేక వారి అధికారము పొందిన వారిచే గాని 30.8.95 తేది బుధవారము ఉదయం 10.30 గంటల నుండి యీ దిగువ అయిటం నెం. Iకి, అల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద బహిరంగ వేలము జరుపబడును. వేలములో పాల్గొన దలచిన వారు ఆయా అయిటంలకు ఎదురుగా చూపబడిన ధరావత్తులు చెల్లించి పాటలలో పాల్గొన వలయును. పాటదారులు ముందుగా ఆయా అయిటంలకు ఎదురుగా చూపబడిన సాల్వెన్సీ సర్టిఫికేట్ అల్లూరు గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి గారి నుండి గాని లేక అల్లూరు రెవిన్యూ మండల అధికారి నుండి గాని పొంది పాట సమయములో ఆయా అయిటంలకు నేరుగా చూపబడిన సాల్వెన్సీ మొత్తములకు దాఖలు చేయవలయును. సాల్వెన్సీ లేని వారు ఆయా అయిటంలకు నేరుగా చూపబడిన అదనపు ధరావత్తు మొత్తము పాట సమయములో చెల్లించి పాటలలో పాల్గొన వలయును. పాటదారుయ సాల్వెన్సీ కన్నా, అధనపు ధరావత్తు కన్నా పెచ్చు పాటపాడుటకు అనర్హుడు. పెచ్చు పాట పాడవలయునన్న అదనపు ధరావత్తు చెల్లించ వలెను. 30.8.95 తేది ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటించిన ఎడల పాట మరుసటి దినము జరుపబడును.

అయిటం నెం. IIకు సంబంధించిన సరఫరాలకు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు 1995 - 96 సంవత్సరమునకు అవసరమైన సరఫరాలకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు సాయంకాలం 4.30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షమున సీల్డు టెండర్లు తెరువబడును. వేలములు మరియు టెండర్లకు సంబంధించిన వివరములు ఆఫీసు పనిచేయు వేళల యందు తెలుసుకొన వలయును.

అయిటం నం. I వేలములు

మార్కెట్టు కొట్టు నం. 7 నుండి 17 వరకు వేలము కొట్టు1 కి ధరావత్తు రూ. 375
కొట్టు 1 కి సాల్వెన్సీ రూ. 10,000/- అదనపు ధరావత్తు రూ. 5,000/-

2. గుంటలలో చేపలు పట్టుకొనుహక్కు

వరుస నం.	పాట వివరములు	ధరావత్తు	సాల్వెన్సీ	అదనపు ధరావత్తు
12.	అప్పుగారుగుంట	900/-	10,000/-	1,200/-
13.	ఓబులుగుంట	450/-	10,000/-	600/-
14.	చెంబడిపాళెంపతులు	225/-	10,000/-	300/-
15.	నెల్లూరునారాయణగుంట	3,750/-	10,000/-	5,000/-
16.	చుట్టుగుంట	375/-	10,000/-	500/-
17.	పొన్నపూడిగుంట	750/-	10,000/-	1,000/-
18.	తొన్నపగుంట	375/-	10,000/-	500/-
19.	వంకపడిగుంట	200/-	10,000/-	300/-
20.	ఎరుకులవానిగుంట	750/-	10,000/-	1,000/-
21.	కుమ్మరగుంట	200/-	10,000/-	300/-
22.	రమణాయగుంట	400/-	10,000/-	600/-
23.	బోడినత్తంగుంట	200/-	10,000/-	300/-
24.	చాకిరేవు కాల్వక్రింద కొత్తగుంట	525/-	10,000/-	400/-
25.	వెంకటనర్సుగుంట	300/-	10,000/-	400/-
26.	3. గ్రంథాలయములో గల పాత న్యూస్ పేపర్లు వేలము			
27.	1994-95, 1995-96 సంవత్సరములో మ్యాగజైనులు దినపత్రికలు వేలము	200/-	5,000/-	400/-
28.	4. పేట బస్టాండు నందుగల పెద్ద ప్యాసింజరు కొట్టు 1 సంవత్సరకాలము అనగా 1995-96, 1996 - 97 సం. ధరావత్తు :	800/-	10,000/-	5,000/-
29.	బస్టాండు నందు గల చిన్న ప్యాసింజర్ రూమ్	600/-	10,000/-	4,000/-
30.	అల్లూరు పాతబస్టాండునందుగల పెద్ద ప్యాసింజరు షెడ్డు	800/-	10,000/-	5,000/-
31.	అల్లూరు పాతబస్టాండు నందు గల చిన్న ప్యాసింజరు కొట్టు	600/-	10,000/-	4,000/-

5. కంపోస్టు వేలము - 1995-96 సం.

31. మానియల్ సిబ్బంది చేతతయారుచేయబడిన కంపోస్టు పిట్‌కి ధరావత్తు రూ. 300/-

అయిటం నం. II టెండర్లు

1. 1995 - 96 సంవత్సరంలో పారిశుధ్యపు పనులు మరియు PWS పనులు కాంట్రాక్టు పద్ధతిపై పనులు చేయుటకు 7 మంది దినకూలీ 1కి 40/-
2. 1995 - 96 సంవత్సరంనకు పబ్లిక్ హెల్తు సామానులు దఫాల వారీగా సరఫరా చేయుట ధరావత్తు 100/-
3. 1995 - 96 సంవత్సరంనకు PWS స్కీము విభాగములు దఫాల వారీగా సరఫరా చేయుట ధరావత్తు
4. ఆఫీసులోగల "S" హైపు కుర్చీలకు కొయ్య కుర్చీలకు ప్లాస్టిక్ అల్లించుట ధరావత్తు 50/-
5. 5 H.P. ఎలక్ట్రికల్ మోటారు (హైస్పీడు) 7.5 H.P. ఎలక్ట్రికల్ మోటారు (హైస్పీడు) సరఫరా చేయుట ధరావత్తు 100/-

కంపెనీలు 1 క్వాలిస్కరు, హైస్పీడు ISI మార్కు కంపెని గ్యారంటీగలది. 2. టెక్నో మోటో

6. దుగ్గుబండి క్రొత్తది సరఫరా చేయుట ధరావత్తు రు.100/- లు

యం. రామయ్య
కార్యనిర్వహణాధికారి
అల్లూరు గ్రామపంచాయితీ, నెల్లూరు జిల్లా

దాసరి తుగ్లక్

కార్యసాధనకు ఎప్పటి కప్పుడు వేస్తూన్న ఎత్తుల్లో ఒకటి "తుగ్లక్" అని దాసరిని ఏ మాత్రం ఎరిగున్నా ఇట్టే గ్రహించ గలగుతారు. ఇది రాజకీయ చిత్రమట. ఈ మధ్య మన రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ రాజకీయ పరంగా జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ఈ చిత్ర కథ అల్లబడిందట. ఆయనే హీరో, ఆయనే దర్శకుడు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో విడుదల చేయాలని ఆయన తాపత్రయం.

ఎన్‌టిఆర్ మళ్ళీ సినిమాల్లో నటిస్తారట

సినిమాల వారు పాల్గొనే సభలకు ముఖ్య మంత్రి ఎన్‌టిఆర్ ఈ మధ్య విచ్చేసి నవురల్లా తనకు మళ్ళీ సినిమాలలో నటించాలని ఉందని సభాముఖంగా తెలియ జేయడం పరిపాటి అయి పోయింది. "శుభసంకల్పం" చిత్రం శతదినోత్సవ సభలో కూడా "ఈ వేదిక పై ఉన్న వారందర్నీ చూస్తుంటే, ఎందుకు వీళ్ళందర్నీ వదలి ఈ రాజకీయ రంగంలోకి వచ్చేశానా అనిపిస్తోంది. నా నిజ జీవితమంతా ఇప్పుడు కళ్ళ ముందు సినిమా రీల్సులా తిరుగు తున్నాయి. విశ్వనాథ్ గారు దర్శకత్వం వహించే చిత్రంలో నటించాల నిపిస్తోంది" అంటూ తన ధర్మపత్ని లక్ష్మి పార్వతి పంక కొంచెం క్రీగంట చూశారు. తలలు బోరులైనా తలపులు బోరులా?



వీర చిత్రంలో రోజా

"నా సినిమా గొప్పలు చెప్పను"

తమ చిత్రాల గురించి గొరంతలు కొండంతలు చేసి చెప్పడం కొందరు దర్శక నిర్మాతలకు ఒక అలవాటు. అందుకు భిన్నంగా భీమవరపు బుచ్చిరెడ్డి "నా సినిమా గురించి ఓహో, ఆహా! అని గొప్పలు చెప్పను. అది నా పాలసీకి విరుద్ధం. నా సినిమా బాగుంటే జనమే చెప్పుకుంటారు. మౌత్ పబ్లిసిటికి మించినది ఏది లేదు. అయితే, ఒక చక్కని చిత్రాన్ని అందించాలని నా ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తాను" అంటే, దర్శకుడు సత్యా "నాది కూడా నిర్మాత పాలసీ, చక్కని చిత్రం అందించ డానికి సమష్టి కృషి చేస్తామంటే" అన్నారు. వీళ్ళ చిత్రానికి ఆగస్ట్ 3 వ తేదిన శ్రీకారం జరిగింది. శ్రీకాంత్, ఊహ, సత్య నారాయణ, కోట శ్రీనివాస రావు, ఆలీ, బాబూ మోహన్, శ్రీహరి, సుధ పాత్ర ధారులు. సంగీతం: విద్యా సాగర్.

"డెఫినెట్‌గా ఈ చిత్రం హిట్ అవుతుంది"

పై మాట చెప్పింది "అమ్మ నా కోడల" చిత్ర దర్శకుడు సాగర్ అనే కాదు "నంది అవార్డ్ కూడా వస్తుంది!" అని ప్రత్యేకంగా తెలియ జేశారు. తయన చిత్రంలో అత్త కోడళ్ళుగా వాణిశ్రీ సౌందర్య నటించారు. వినీత్ కుమార్ హీరో. చంద్ర మోహన్, ఆలీ, గాయత్రి భరతి తదితరులు నటిస్తున్నారు.

"భారతదేశ్" పార్టీ

"నా సోదరులు రాజ్‌కుమార్, రజనీ కాంత్ కన్నడ, తమిళ సినీ రంగంలో నాకున్నంతటి ప్రజాదరణ గలవారు. నాలాగే వీరిద్దరూ కూడా రాజకీయాలలోకి ఎందుకు ప్రవేశించ కూడదు?" అని ఆగస్ట్ 10న తిరుపతి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టూ ఎన్టీఆర్ చెప్పారు. కాని, రాజ్‌కుమార్, రజనీ కాంత్ లిద్దరూ ఆ విషయానికి స్పందించక మౌనంగా ఉండి పోవడం గమనార్హం. అది వారి విజ్ఞతకు నిదర్శనం.

"రాంబంటు"

ముళ్లపూడి వెంకట రమణ రచన, బాపు దర్శకత్వంలో "రాంబంటు" చిత్రం సెప్టెంబర్ మొదటి వారంలో విడుదల కావచ్చు. హీరో రాజేంద్ర ప్రసాద్ నమర్పణ.

రాష్ట్రమంత్రి సినీ మోజు

రాష్ట్ర రవాణా శాఖా మాత్యులు చంద్ర శేఖర్ "హాలుండతవరు" అనే కన్నడ చిత్రాన్ని బెంగుళూరులో చూశారట. అదే చిత్రం తెలుగులో "పుట్టింటి గౌరవం"గా కృష్ణతో విజయ నిర్మల దర్శకత్వంలో తయారవు తుందని తెలిసి "కన్నడ చిత్రం నాకు బాగా నచ్చింది. ఇలాంటి చిత్రాలలో నటించాలని సహజంగా ఎవరికైనా ఉంటుంది" అనగానే ఆ చిత్రంలో ఒక బ్యాంక్ మేనేజర్ పాత్రను ఇచ్చారట నిర్మాత జి. ఉమా మహేష్. ఈ మధ్య మన మంత్రులు సినిమా ప్రారంభోత్సవాలకు తెగ హాజరవు తున్నారు. ఎంపి మోహన్ బాబు నటించే ఆరోమా ఆర్ట్స్ చిత్రం ప్రారంభోత్సవానికి తిరుపతికి పాతిక కిలో మీటర్ల దూరంలో ఉన్న నారావారి పల్లెకు విచ్చేసిన మంత్రులు దేవినేని నెహ్రూ క్లాప్ కొట్టారు; వరిటాల రవి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. చిత్తూరు జిల్లా ఎస్‌పి, సి.ఎస్. నాయుడు ముఖ్య అతిథిగా వచ్చారు!

"సంప్రదాయం"

"అక్టోబర్‌లో ప్రారంభం" అన్నారు ఎస్‌వి కృష్ణారెడ్డి. తయన దర్శకత్వంలో ఎస్.వి.ఎస్. క్రియేషన్స్ నిర్మించే "సంప్రదాయం" చిత్రంలో కృష్ణ, ఇంద్రజ నాయకా నాయికలు.

"ఊరికి మొనగాడు"

శ్రీకాంత్, సంఘవి, నీలిమ, కవిత, శ్రీలక్ష్మి, ఎ.వి.ఎస్., గిరిబాబు, వేలు, నర్రా ప్రభృతులు నటించే "ఊరికి మొనగాడు" చిత్రం సెప్టెంబర్‌లో విడుదల కావచ్చు. దర్శకత్వం: యు. నారాయణ రావు.

స్వస్థతతో తిరిగొచ్చిన శ్రీదేవి తల్లి

బ్రెయిన్ ట్యూమరకు మెదడులో కుడి వైపు శస్త్ర చికిత్స చేయడానికి బదులు ఎడమ వైపు జరిగాక, తప్పు నవరించ బడిన తర్వాత అమెరికా హాస్పిటల్ నుంచి పూర్తి స్వస్థత చేకూరిన అనంతరం మద్రాసుకు తిరిగొచ్చింది

కొరవ 11 పేజీలో

శృంగారం తప్ప మరేదీ లేదు

ఆడాళ్లూ.. మజాకా!

ముత్యాల సుబ్బయ్య ప్రయోజన కరమైన చిత్రాలు రూపొందించి మంచి దర్శకుడుగా పేరుగాంచారు. ఆయన చిత్రాలకు అపూర్వ ఆదరణ లభించింది. దర్శకుడుగా అంతటి ఉన్నత స్థానంలో వున్న ముత్యాల సుబ్బయ్య ఏ విధంగానూ ప్రయోజనం లేని "ఆడాళ్లూ.. మజాకా" చిత్రాన్ని తయారు చేసి పప్పులో కాలేశాడా అనిపోస్తోంది.

పేరున్న ముత్యాల సుబ్బయ్య అనలు ఈ చిత్రానికి దర్శకత్వం వహించి వుండ కూడదు. ఎందుచేత నంటే కథలో బలం లేదు. అయితే కథలో బలం లేకున్నా తమ నేర్పుతో కథనాన్ని గొప్పగా నడిపించి, విజయ వంతం చేసే దర్శకు లున్నారు. ముత్యాల సుబ్బయ్య మాత్రం ప్రాణం లేని ఈ చిత్రం కథకు తన కథనం ద్వారా జీవం కల్పించ లేక పోయారు.

చిత్రం మొదటి భాగం నీరసంగా సాగుతుంది. రెండో భాగంలో వున్నట్టుండి పూనకం వచ్చినట్లు ఊపందు కుంటుంది. ఏవో ఒకటి రెండు సన్నివేశాలు తప్ప మిగతా పన్నీ ఘటనలన్నీ కృత్రిమంగా కనిపిస్తాయి. నేరం, పరిశోధన, శృంగారం, హాస్యం వీటి మీద కథను అల్లారు. ఒకామె (ఊహ) తన స్నేహితురాలిని మానభంగం నుంచి తప్పించేందుకు ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నంలో ఒకతను చనిపోతారు. ఆ హత్యా నేరం ఆమె మీదకు వస్తుంది. ఈ దృశ్యం చాలా కృత్రిమంగా రూపొందించ బడింది. మిగతా దృశ్యాల్లోనూ అనలు విషయం తుంగలో తొక్కి, అనవసరమైన హడావుడి చూపబడింది.

ఇక కథలోని శృంగారంతో దర్శకుడు తన రసికత్వం కొంత ప్రదర్శించ గలిగాడు. "ఆడాళ్లూ.. మజాకా" అని పేరున్న ఈ చిత్రంలో ఆడవాళ్లు దండిగా వుండటం వల్ల శృంగారానికి కొరతే ముంటుంది.

ఇక హాస్యం విషయానికొస్తే ఇందులో పేరు మోసిన హాస్యగాళ్లు ఆలీ, వేలు, సుధాకర్, బ్రహ్మానందం, ఎ.వి.ఎస్. వగైరాలంతా వున్నారు. కాని వీరు సరైన హాస్యం అందించ లేక పోయారు. హాస్యం పేర ఆలీ వెకిలి చేష్టలు, వెర్రి వాలకాలు, పెంచలేక పోయాయి. గుండవరపు ఆడ పిల్ల వేషాలు జగుప్సా కరంగా వున్నాయి.

సాయినాథ్ మాటలు సన్నివేశాలకు బలం కూర్చలేక పోయాయి. పాత్రల విలువలను సుబ్బారావు మరిద్దరు కలిసి వ్రాసిన పాటల్లో విన తగినది ఒక్కటి లేదు. వందే మాతరం శ్రీనివాస్ సంగీతం అంతంత మాత్రంగానే వుంది. ఈ అవక తవకలనంతా దర్శకుడు సరిదిద్ద లేనందువల్లనే చిత్రం చాలా పేలవంగా తయారైంది.

ఈ చిత్రంలో ఆడవాళ్ల సంఖ్య ఎక్కువ. కాని వారు చూపిన మజాకా మాత్రం చాలా తక్కువ. మగమ్మగాల కాటుకు గురైన కొంత మంది ఆడవాళ్లు ఒక రక్షణ వలయంలో చేరి తమ మజాకా చూపుతారు. తన స్నేహితురాలిని మానభంగం నుంచి రక్షించబోయి హత్యానేరంలో చిక్కుకున్న ఆమె రక్షణ వలయంలో చేరుతుంది. అలాగే ఒకామె కారులో తన ప్రియుడి కామదాహానికి గురై ఈ రక్షణ వలయంలోకి వస్తుంది. తన మేనమామ తనను వ్యభిచార వృత్తిలోకి దించబోగా ఆ అమ్మాయి తప్పించుకొని ఈ రక్షణ వలయంలోకి చేరుతుంది. ఇలా ఇంకా కొంత మంది ఆబలలు రక్షణ వలయంలో చేరి సబలలుగా నిరూపించు కుంటారు. ఇది కథ.

చిత్రసమీక్ష
గ్రిద్దలూరుగోపాలరావు

జమీన్‌రైతు
మొబ్బరురందా రూ. 100/-
అర్ధసంవత్సర రందా రూ.50/-
విడిప్రతిరూ. 2/-

TWO STORIED BUILDING FOR SALE
Located in Nellore Town, Towards West of Vedayapalem Bus Stand - in Pattabhiramireddy sites - A site of 60 Ankanams having two storied Building of 32 Ankanams is for sale. Please Contact
Vanamali - Phones: 27354, 23334

నిర్మల వక్కపొడి
చేతే తాకకుండా పూర్తిగా యంత్రాల సహాయంతో తయారౌతున్న నిర్మల వక్కపొడి
15 పైసల పొట్లాలు రుచి చూడండి

న్యాయపంచాయితీల్లో న్యాయం దొరకదు!

మద్దాలి మల్లికార్జున రావు

ఆంధ్రప్రదేశ్ మండల "న్యాయ పంచాయితీ చట్టం" - 1995

సాంఘిక న్యాయం, విద్య, వైద్య సదుపాయాలు కలుగచేయడం ఉత్తమ ప్రభుత్వ లక్ష్యం కావాలి. అవి నేడు మృగ్యమైనాయి. మన రాజ్యాంగంలో న్యాయ వ్యవస్థ కొక ఉన్నత స్థాన ముంది. నేటి "న్యాయవ్యవస్థ" మనకు ఆంగ్లేయుల నుంచి వచ్చిన వారసత్వం. న్యాయాన్యాయ నిర్ణయాలకు, నాటి మానవ నైతిక విలువలు ఆధారం; వాటిని దృష్టిలో వుంచుకొని ప్రవర్తనా నియమావళి (ప్రొసిజర్) ఏర్పాటు చేశారు. నేడు ప్రతి రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. అలాంటి మార్పులకు న్యాయవ్యవస్థ అతీతం కాదు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన న్యాయ వ్యవస్థ బీటలు వారుతున్నది. వివాదాలు త్వరితంగా పరిష్కరించడంలో న్యాయస్థానాలు విఫల మౌతున్నాయి. కారణం న్యాయ వ్యవస్థ నిర్మాణ విధానమా? అది అవలంబించే నియమావళా? న్యాయవాదులా? లేక వివాద గ్రస్తుల మనస్తత్వమా? అని చర్చించు కొంటే, వారి వారి వంతుకు అందరూ బాధ్యులుగానే కన్పడుతారు.

ఇటువంటి "కాలహరణ" నివారణకు తయారు చేయబడినదే "న్యాయ పంచాయితీ చట్టం" చట్టం ప్రకారం ప్రతి మండలానికి ఒక "న్యాయ పంచాయితీ" ఏర్పరుస్తారు. అందులో ఐదుగురు మెంబర్లు. జిల్లా జడ్జిని సంప్రదించి, జిల్లా కలెక్టరు వారిని నియమిస్తారు. 30 సంవత్సరాల వయస్సుకు మించిన, న్యాయ పట్టాదారుడు గాని, సంఘ సేవకుడు గానీ, లేదా పట్టభద్రుడు గాని, లేదా ప్రతిష్ట గల వ్యక్తిగాని సభ్యులుగా వుండడానికి అర్హులు. అయిదుగురులో ఒకరు షెడ్యూలు కులాల వారు గానీ, బలహీన వర్గాలకు చెందిన వారు గానీ, లేదా మైనారిటీ వర్గానికి చెందిన వారు గానీ, లేక మహిళా మెంబరు గాని అయివుండాలి.

అలాగే ప్రతి న్యాయ పంచాయితీకి "ఒక" న్యాయపాలకుడిని జిల్లా కలెక్టరు, జిల్లా జడ్జిని సంప్రదించి నియమిస్తారు. ఆయనకు కొన్ని అర్హత లుండాలి (1) మాజీ న్యాయమూర్తిగా గాని (2) మూడు సంవత్సరాలు, మెజిస్ట్రియల్ అధికారాలు చలాయించిన వారు గానీ (3) ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు సివిల్, క్రిమినల్ పరీక్షలందు ఉత్తీర్ణులైన వారుగా గాని వుండాలి; లేదా మూడు సంవత్సరాలు, న్యాయ పంచాయితీ మెంబరుగా వుండినా చాలు. పై మెంబర్లు మూడు సంవత్సరాలు అధికారంలో వుంటారు.

న్యాయ పంచాయితీలు ప్రతి రోజు సమావేశ మౌతాయి. వాయిదా లుండవు. వీటి న్యాయ నిర్ణయ ప్రక్రియకు సివిల్ ప్రొసిజరు క్రిమినల్ ప్రొసిజరు యెవిడెన్స్ చట్టాలు వర్తించవు. అందువల్ల విచారణ విధాన ప్రకియలు అంటూ వుండవు. యీ విచారణలలో న్యాయవాదులు బహిష్కరించ బడినారు. న్యాయ పంచాయితీ వారి తీర్పు పై జిల్లా జడ్జికి అప్పీలు చేసుకోవచ్చు. మండల న్యాయ పంచాయితీ నుండి మరో మండల న్యాయ పంచాయితీకి జిల్లా జడ్జి కేసులను మార్చవచ్చు. పంచాయితీ పరిధిలోకి వచ్చే వివాదాలను, ఆరు వారాల లోపల పరిష్కరించాలి.

న్యాయ పంచాయితీ పరిధిలోకి వచ్చు సివిల్ తగాదాలు (1) రూ. 50,000/-లుకు మించని వివాదాలు (2) వేతనాలు చెల్లించని వివాదాలు (3) భూ కామందుకు, కౌలు దారునికి మధ్య వివాదాలు (4) నీటి తగాదాలు (5) హద్దుల తగాదాలు (బౌండరీ) (6) దారి హక్కులు (7) భూమి విక్రయ వివాదాలు (8) వివాహ సంబంధ తగాదాలు (9) భరణం దాఖలు; అలాగే చట్ట మూడవ విభాగంలోని క్రిమినల్ కేసులు న్యాయ పంచాయితీలలో విచారించ వచ్చు. విచారణ పూర్తి అయిన వారం లోపల తీర్పు చె[illegible]లి. విచారణ తెలుగు భాషలో జరుపుతారు.

పైన చెప్పిన మౌలిక నిబంధనలు పరిశీలించితే, చట్ట ఉద్దేశం నెరవేరునా? న్యాయార్థికి సత్వర న్యాయం చేకూరు తుందా? ఈ చట్టం రాజ్యాంగ బద్ధమా? అనే ప్రశ్నలు తలెత్తుతాయి. దీనిపట్ల న్యాయవాదులు, కొన్ని కొవిదులు విముఖత చూపుతున్నారు. ఈ చట్టం ప్రజాశ్రేయస్సును కాపాడదని, తిరుగుబాటు వాతావరణం నెలకొనే అవకాశాలు ఎక్కువని, న్యాయవాదులు విమర్శిస్తున్నారు. న్యాయవాదిని, పంచాయితీలో బహిష్కరించినంత మాత్రాన జరిగే నష్టమేదీ లేదు. అది కోర్టు కాదు కనుక రాజ్యాంగ విరుద్ధం కాదు. కార్మిక న్యాయ వ్యవస్థ (లేబర్ కోర్టు) లో కూడా న్యాయవాది బహిష్కరించ బడినాడు, న్యాయవాదులు స్వార్థ పూరితులై గానీ, రాజకీయ ప్రమేయంతో గానీ, యీ చట్టంను వ్యతిరేకించడం లేదు. వారి వ్యతిరేకతకు ముఖ్యకారణాలు కొన్ని వున్నాయి.

(1) న్యాయ పంచాయితీ సభ్యులు, న్యాయ పాలకుడు కలెక్టరు చేత నియమింప బడుతున్నారు. మన రాజ్యాంగ చట్ట ప్రకారం న్యాయనిర్ణేత విధులు నిర్వహించేందుకు అనేక నిబంధనలు వున్నాయి. అవి న్యాయ వ్యవస్థ నిర్వహించ వలసినవి. అటువంటి విధులను నిర్వహించే అధికారం, కావలసిన అర్హతలు, ఒక జిల్లా కలెక్టరుకు కట్టబెట్టడం రాజ్యాంగ విరుద్ధం కాదా? (2) ఆ నియామకంలో, జిల్లా జడ్జిని సంప్రదించమన్న మాట కేవలం నామ మాత్రమే గదా? (3) నేటి సమాజం, రాజకీయ కాలుష్యంతో బాధపడుతున్న విషయం సత్య దూరం కాదు. మరి, నియామకాలు, ఈ అశాంతికి దారితీయవా? (4) న్యాయార్థి, తన వివాదం సత్వర పరిష్కారాన్ని కోరడంలో వుద్దేశ్యం కేవలం కోర్టు గాని న్యాయ పంచాయితీలు గాని యిచ్చు తీర్పులు గాదు. ఆ తీర్పులు అమలు జరిపి తమకు చెంద వలసిన పరిహారం త్వరితగతిన చెందాలని వారు కోరుకుంటారు. మరి యీ చట్టంలో "పంచాయితీ ఆర్డర్లు డిక్రీలను" జిల్లా మునసబు కోర్టు అమలు జరుప వలసి వుంది. తీర్పు చెప్పుటలో సిపిసి విధాన ప్రకియ పనికి రాదు; డిక్రీ అమలు మాత్రం సిపిసి ప్రకారం జరపాలి. డిక్రీ అమలు జరుపుట యెంత ప్రయాసో, కాలహరణమో అందరికీ తెలుసు. యీ నిబంధన హాస్యాస్పదం. ఫ్రెంచి దేశంలో డిక్రీ అమలు జరిపి, పరిహారం, అందజేసే బాధ్యత డిక్రీ యిచ్చిన కోర్టుదే. మన విధానంలో డిక్రీ హోల్డరు నానా యాతనలు పడాలి. తన పరిహారం రాబట్టు కొనుటకు కష్టపడాలి. మండల పంచాయితీలకే ఆ విధిని యిస్తే డిక్రీ అమలు త్వరగా జరుగుతుంది. ఈ విధానం వల్ల జిల్లా మునసబు కోర్టులు కేవలం డిక్రీలుఅమలు జరుపు కోర్టులుగా తయారయ్యే అవకాశం ఎక్కువ. (5) న్యాయ పంచాయితీల తీర్పు పై జిల్లా జడ్జికి అప్పీలు అవకాశం పొందు పరిచారు. అప్పీలు పొందు పరచడంలో వాదికి చెంద వలసిన పరిహారం ధన రూపమైతే 75 శాతం ధనం కట్టాలి.

ఆ షరత్తు వల్ల ప్రతివాది అప్పీలు చేయుటకు సిద్ధపడడు. ఇలాంటి చట్టం ఇది వరకు 1964లో తయారు చేయబడి, అమలు చేయలేదు. కారణాలు ఏవైననూ, యీ నాటి చట్టం, యే ఉద్దేశ్యంతో, ఆశయాలతో, చేయబడు తున్నదో, దాని ఫలితాలు వాటికి విరుద్ధంగానూ, ప్రజలలో అపోహలకు, అశాంతికి దోహదకారి అవడం సత్యం; ప్రభుత్వం పునరాలోచన చేయడం శ్రేయస్కరం.

50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

అవీ - ఇవీ

టాగూర్ వర్ధంతి: శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారి అధ్యక్షతన వి.ఆర్. కాలేజి యాజమాన్యాన 7వ తేది సాయంత్రం జరిగింది. ప్రిన్సిపల్ సచ్చిదానందం, పి.సి. అలెగ్జాండర్ గారలు టాగూర్ జీవిత విశేషాలను గుర్చి ముచ్చటించిరి.

-విమర్శకుడు

సినిమా రంగం

స్వర్గసీమ

వానా కాలం పోగానే విడుదల చేద్దామను కుంటున్నారు. భానుమతి యిందులో బాగా షైన్ అయింది.

వేమన

నాగయ్య ప్రధాన పాత్రధారి, కె.వి. రెడ్డి డైరక్షన్. ఇది వాహినీ వారి చిత్రల్లాగానే వుంటుంది.

పండిత - రాయలు

వ్రాత కోతలన్నీ పూర్తిగా వచ్చాయి. గమ్మత్తేమి టంటే డైలాగ్సు తెలుగులో [illegible] ఆరవంలోకి తర్జుమా అవుతున్నాయి. అందువల్ల సాంప్రదాయాలు జాతీయాలు అప్పటంగా వుండవచ్చు. జయమ్మ రుక్మిణి విషయ మట్లుండగా మ్యూజిక్ డిప్లమో హోల్డర్ వరద రాజన్ ఒక న్యూఫైన్‌డ్ యీ చిత్రంలో. మరి గలిస్తే రావే షాజహాన్ పాత్ర ధరిస్తున్నాడు.

మాయలోకం

చిత్రం పూర్తయింది కాబోలు. తిరుబడిగా పాట కచ్చేరిలతో కాలం గడుస్తున్నది. మాయలోకం బాల నాగమ్మ లాగా పేజేస్తుందని రషస్ చూచిన వాళ్లంటున్నారు, తర్వాత చిత్రం నీలాసుందర పరిణయమని, శ్రీకృష్ణ శృంగార లీలలని అంటున్నారు. అంటే పౌరాణికానికి వెళ్లుతున్న దన్నమాట.

మాయామశ్చీంద్ర

ప్రొడ్యూజర్ రామయ్య, ఎడిటింగ్, రికార్డింగ్ పూర్తి జేసికొని మద్రాను చేరినా డంటున్నారు. బొంబాయిలో రష్ ప్రింట్ చూచినవాళ్లు 45 [illegible] యీ చిత్రానికి ప్రథమ తాంబూ[illegible]ం యిస్తున్నారు. కన్నాంబ [illegible] చ[illegible]గా దీనిలోనూ నటించలేదని [illegible]ంచిన వారి మాట. అఫర్సు అమితం[illegible] [illegible]కుతున్నవి. వర్షాల వతల విడుదల [illegible]బోలు.

కన్నమ్మ

మంగమ్మ చెల్లెలు కన్నమ్మను చూచి నోళ్లంతా అభినంది స్తున్నారట. బాల నాగమ్మ మాదిరి డబ్బుతడు తుందని అంచనా వేస్తున్నారు. నెక్స్‌ట్ పిక్చరు చంద్రలేఖను వాసను స్వయంగా డైరక్టు చేస్తాడని పుష్పవల్లి అంటున్నది. ఉదయ శంకర్ కల్పనలో అంతరంగిక వర్గ ప్రవర్తన బాగా లేదంటున్నారు.

బలాదిలేహ్యం

నరముల బలహీనత, గుండె దడ, ఆయాసము, బ్లడ్ ప్రెషరు, మొదలగు వ్యాధుల పై పనిచేయును. జీర్ణశక్తి, రక్తపుష్టి బలము ఉత్సాహమును కలిగించును. 200 గ్రాముల సీసా రూ. 45/- మా వద్ద ప్రత్యే ఆయుర్వేద ఔషధములు లభించును.

జనార్ధన ఆయుర్వేద ఫార్మసీ

4/607, ఉస్మానసాహెబ్‌పేట

నెల్లూరు - 524 002.

జనవాణి

3వ పేజీ కొరవ

న్యాయవాదులు వాదించ రాదంటూ ప్రభుత్వం బిల్లులో పేర్కొనడం సబబుగా లేదు. నిరక్ష రాస్యులు, అమాయకులైన గ్రామీణ రైతులు తమ సమస్యలను పంచాయితీ కోర్టులో ఎట్లా నివేదించ గలరో అర్థం కావడం లేదు. పార్టీ కార్యకర్తలకు మరికొన్ని పదవులు కల్పించడం కోసమే ఈ బిల్లు సృష్టించి నట్లుంది. గ్రామీణ ప్రాంతాల్లో వర్గాలు రాజ్యమేలు తుంటాయి. అసమగ్రంగా వున్న చట్టాలు అధికారాల వల్ల సామాన్యులకు మరింత అన్యాయం జరిగే అవకాశాలు ఎక్కువగా వున్నాయి. ఈ బిల్లును ప్రభుత్వం పునః సమీక్షించాలి.

కావలి -ఎం. వెంకటేశ్వరరావు

ఇస్లాం మతం హింసను ద్వేషిస్తుంది!

కాశ్మీర్‌లోని అల్‌ఫరాన్ తీవ్రవాద సంస్థ తాను నిర్బంధంలోకి తీసుకొన్న 5 గురు విదేశీయుల్లో ఒక నార్వే దేశస్థుర్ని చంపి వేయడం పరమ కిరాతకం. ఇస్లాం హింసను ద్వేషిస్తుంది. మరి ఇస్లాంను ఆచరించే తీవ్రవాద సంస్థల నాయకులు ఈ ఘాతుకాలకు ఎందుకు పాల్పడు తున్నారో అర్థం కావడం లేదు. జైలులో వున్న 15 మంది తమ సహచరులను వెంటనే విడుదల [illegible]లని లేకుంటే మిగిలిన నలుగురు బందీలను హతమా[illegible]మని ప్రభుత్వాన్ని హెచ్చరించడం దుర్మార్గం. కరుడు గట్టిన తీవ్రవాదులను విడుదల చేసే పద్ధతికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇటువంటి బెదరింపులకు లొంగితే తీవ్రవాదుల అరాచకాలు ఇలాగే కొనసాగు తుంటాయి. భారత దేశంలో తీవ్రవాద కార్య కలాపాలను [illegible]తరం పెంచి పోషిస్తూ, కాశ్మీర్ [illegible] స్వేచ్ఛగా జీవించకుండా చేస్తున్న పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పాలి.

నెల్లూరు -ఎస్. రమాదేవి

తిరుపతి వెంకన్నకు అన్యాయం జరిగింది!

టిటిడి బోర్డు సభ్యుల పదవీ స్వీకారం సందర్భంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తుడైన ఎన్టీఆర్ స్వయంగా ఆలయ పవిత్రతను చెడగొట్టడం, దైవ విధులను దుర్వినియోగ పరచడం శోచనీయం. ఆధ్యాత్మిక చింతనకు నిలయమైన శ్రీవారి సన్నిధిని రాజకీయ వేదికగా మార్చడం ఎన్టీఆర్‌కే చెల్లింది. గర్భగుడికి ఎదురుగా వున్న మండపంలో కార్యక్రమం నిర్వహించి గంటల తరబడి భక్తులను ఇబ్బందుల పాలు చేయడం సమంజసం కాదు. తిరుపతి వెంకన్నకు జరిగిన అన్యాయానికి ఆయనే ఎన్టీఆర్‌కు తగిన రీతిలో బుద్ధి చెప్పి తీరుతాడు.

తిరుపతి -యు.ఆదినారాయణమూర్తి

బస్సుల్లో ఎప్పుడూ రష్ - నష్టాలెందుకు వస్తాయి?

గ్రామీణ రోడ్ల పై కనపడే ఆర్టీసి బస్సులు అత్యంత అధ్వాన్న స్థితిలో వుంటాయి. కాని అవి ఎల్లప్పుడు ప్రయాణికులతో క్రిక్కిరిసి వుంటాయి. మన రాష్ట్రంలో పల్లె ప్రజలే ఎక్కువగా ఆర్టీసి బస్సు లెక్కుతారు. మరి రోడ్డు రవాణా సంస్థకు నష్టాలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదు. వీటికి అసలు కారణం ప్రతి స్థాయిలో పెరిగి పోతున్న అవినీతి, అసమర్థత, అధికారుల దుబారా ఖర్చు. పనికి మాలిన రాయితీలు ఈ దుస్థితికి కారణ మవుతున్నాయి. వీటిని సరిదిద్దు కోకుండా ప్రజల పై భారం వేయడం తగదు.

బుచ్చిరెడ్డిపాళెం -వి.విజయ



స్పందన మహిళా మండలి మేలుకొలుపు కార్యక్రమ వేదిక పై శ్రీమతి సోల జానకి దేవి, స్వరూపరాణి, ఎం. భవానమ్మ, పందిళ్లపల్లి అరుణమ్మ

నెల్లూరు సంగతులు

4 పేజీ కొరవ

వరకు 6700 పొదుపు లక్ష్మి సంఘాలు ఆరు కోట్ల మూడు లక్షల రూపాయలు వివిధ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో పొదుపు చేసినట్లు చెప్పారు. సాంబశివ రావు కలెక్టర్‌గా వున్నప్పుడే పొదుపు లక్ష్మి పథకంలో 6 కోట్ల వరకు పొదుపు చేయబడి వుండింది. అంటే ఈ ఆరు నెలల్లో కేవలం 3 లక్షలు వసూలైందన్నమాట. పోరాం బడికి కార్యక్రమానికి బ్రిటిష్ ప్రభుత్వం జిల్లాకు 40 కోట్లు కేటాయించినట్లు మంత్రి చెప్పారు. పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రం మొత్తం మీద మొదటి మూడు ర్యాంకులు జిల్లాకు రావడం గర్వకారణమని మంత్రి విద్యార్థులను అభినందించారు. కుటుంబ నియంత్రణ లక్ష్యమైన 20 వేల ఆపరేషన్లలో కేవలం 4,667 జరిగి జిల్లా ఈ ఏడాది ఎందువల్లో వెనుకబడి పోయింది. పెరేడ్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యకమాలతో పాటు ఈ మధ్య పౌర సంబంధాల శాఖ వారికి ఆస్థాన నర్తకి అయిన కుమారి సుచిత్ర నృత్యం సాయంత్రం కస్తూరిబా కళాక్షేత్రంలో ఎప్పటిలానే జరిగి పోయింది

ఆగస్టు 15

మునిసిపల్ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్న కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కోర్టులో జడ్జి ఎల్. అప్పారావు, ఇందిరాభవన్‌లో ఆనం సంజీవ రెడ్డి, జడ్పీ ఆఫీసులో డాక్టర్ నాగభూషణమ్మ, సెంట్రల్ బ్యాంకులో వేనాటి మునిరెడ్డి తమ చేతుల మీదుగా జాతీయ పతాకాలు ఆవిష్కరించారు.

పెయింటర్స్ అసోసియేషన్ సమావేశం!

పెయింటర్స్ సంక్షేమం కోసం ఏర్పడిన నెల్లూరు జిల్లా బిల్డింగు పెయింటర్స్ అసోసియేషన్ ప్రథమ సమావేశం 6 తేది రంగనాయకుల పేటలోని మాదాల బాల తిమ్మయ్య కళ్యాణ మండపంలో జరిగింది. సీనియర్ పెయింటర్ ఎం. యతిరాజా సభకు అధ్యక్షత వహించారు. హార్డువేరు పెయింట్స్ షాపు అధినేత వివి రమణయ్య, కావలి పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా తదితరులు వేదిక పై ఆశీనులయ్యారు. యూనియన్ నియమ నిబంధనలు చర్చించాక నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షునిగా ఎం. పళని, ఉపాధ్యక్షునిగా కె. వెంకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం. కృష్ణమూర్తి, సహ కార్యదర్శిగా పి. రామచంద్రయ్య, డి. బుజ్జయ్య, డి. శ్రీనివాసులు, కోశాధికారి డి. కుమార స్వామి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నెల్లూరు, కావలి, పొదలకూరు గ్రామాల నుండి వందల సంఖ్యలో పెయింటర్లు విచ్చేశారు.

అమలు కాని నిర్ణయాలు ఎందుకు?

జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి సమావేశాలు తరచూ జరుగుతూనే వున్నాయి. కాని మండలిలో తీసుకొన్న నిర్ణయాలు ఎంత మాత్రం అమలు అవుతున్నాయనే విషయాన్ని ఎమ్మెల్యేలు గాని, అధికారులు గాని పెద్దగా పట్టించు కోవడం లేదు. తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడ్డాక జిల్లాలో తొలి సమావేశం 14 తేది జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దేవేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. జిల్లా మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డి అనారోగ్యం వల్ల, నెల్లూరు ఎమ్మెల్యే శ్రీ రమేష్ రెడ్డి బహిష్కరణ వేటు వల్ల కాబోలు సమావేశానికి రాలేదు. సమావేశంలో ముఖ్యంగా చర్చించిన అంశాలను మంత్రి విలేకరులకు వివరించారు. జిల్లాలో విస్తారమైన రొయ్యల పరిశ్రమ వల్ల 354 గ్రామాల్లో మంచి నీటి సమస్య ఏర్పడిందట. దీని నివారణకు 42.88 కోట్లు ఖర్చు అయ్యే ప్రణాళికను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తీర్మానించారట. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేనందున, కేంద్ర ప్రభుత్వం వద్ద ఇటువంటి ప్రత్యేక పథకాలకు నిధులు మంజూరు చేసే అవకాశం వున్నందున ఒక ఛాన్స్‌గా ఈ ప్రయత్నమని మంత్రి వివరించారు. సోమశిలకు సంవత్సరానికి మంజూరు చేసే 8 కోట్లలో మూడు వంతులు వుద్యోగుల జీతాలకే సరి పోతుందనే విషయం అందరికీ తెలిసిందే. ఇక నుండి 20 కోట్లు అదనంగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించారు. రోడ్లు భవనాల శాఖలో 4 కోట్లు వ్యయమయ్యే పనులను సిద్ధం చేశారు. కాని కేవలం 85 లక్షల రూపాయల నిధులే ఇప్పటికి నిల్వ వున్నాయి. మిగతా మొత్తాన్ని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఇరిగేషన్, పంచాయితీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో వున్న ప్రస్తుతం దెబ్బ తిని వున్న 200 చెరువులకు ఎంత ఖర్చు పెట్టాలో ఒక నివేదిక తయారు చేయమని ఆదేశించినట్లు చెప్పారు. జిల్లాకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో వున్న పెండింగ్ పద్దుల జాబితా దుమ్ము దులిపి తన చేతికి ఇవ్వమని మంత్రి విలేకరులను కోరడం ఆనంద దాయకం. ముఖ్య మంత్రి జిల్లాకు త్వరలో వస్తున్నందున మరోసారి సమీక్షా మండలి సమావేశం ఏర్పాటు చేస్తానని మంత్రి చెప్పారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ గిరిధర్, జడ్పీ అధ్యక్షురాలు డాక్టర్ నాగభూషణమ్మ మంత్రి సరసన వేదిక పై ఆశీనులయ్యారు.

నెల్లూరు లయన్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 15

49 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు లయన్స్ క్లబ్ ఘనంగా జరిపింది. దర్గామిట్టలోని మైథిలి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో క్లబ్ అధ్యక్షుడు టి. పాండురంగం జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. స్కూల్‌లో అన్ని క్లాసుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యులు డిక్షనరీలు బహుమతులుగా పంచి పెట్టారు. సాయంత్రం టౌన్‌హాల్ రీడింగు రూమ్‌లో స్వాతంత్ర్య సమర యోధుడు ఎ. వీర రాఘవులును సన్మానించారు. లయన్స్ క్లబ్ సేవా ప్రియ ఆధ్వర్యంలో తిప్పరాజు వారి వీధిలోని కె.వి.ఆర్. మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఐ. ప్రమీలా రాణి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో లైన్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సురేష్ ఎస్.ఎస్.వి. రామ మోహన రావు, ఐ. ఉదయ భాస్కర రావు, డాక్టర్ జయచంద్ర, పి. సత్యనారాయణ, శ్రీమతి మైథిలి ,మనోహర్ రెడ్డి, అమృత, సరళ పాల్గొన్నారు.

> ### నీతికి చిరునామా?
>
> టి.పి.జాన్‌లైన్
>
> మతితప్పి
> గతితప్పి
> 'నీతి' కోసం
> నిలుచున్న చోటు నుంచి
> నింగి వరకు వెతికాను
> 'నీతి' చిరునామా దొరకలేదు
>
> అవినీతి సామ్రాజ్యవాదులు
> సాక్ష్యాధారాలు లేకుండా
> 'నీతి' అనే రెండు అక్షరాలను
> ఉరివేసేశారు
>
> 'నీతి' మీదున్న
> సానుభూతి రుతుపవనాలలో
> తడిసిన ప్రతి అంగుళం
> 'నీతికి' అంత్యక్రియలు
> జరిపించేశాయి
>
> ఇక
> 'నీతికి' చిరునామా ఎక్కడ?

నెల్లూరు క్లబ్‌కు కొత్త కార్యవర్గం

110 సంవత్సరాల నిండిన నెల్లూరు క్లబ్ సర్వ సభ్య సమావేశం 15 తేది జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా నిడుమసలి రామ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షునిగా ఎం. వీరబ్రహ్మం గుప్త, కార్యదర్శిగా ఎన్. శివకుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యుల్లో పి.వి. రాఘవ రెడ్డి, కె. సురేంద్రనాథ్ రెడ్డి, ఎన్ జనార్ధన రెడ్డి, పి. విజయ కుమార్ రెడ్డి, టి. సురేష్ బాబు, డాక్టర్ ఎవి సుధాకర్ రావు, సి.హెచ్. రమణయ్య, ఎం. రామ రాఘవ రెడ్డి వున్నారు.

మహిళలకు మేలుకొలుపు

నెల్లూరులోని స్పందన మహిళా మండలి ఆధ్వర్యంలో వర్కర్స్ ఎడ్యుకేషన్ కార్యక్రమం 9, 10 తేదీల్లో జరిగింది. సరస్వతి విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజయవాడ నుండి వచ్చిన మహిళా అధికారిణి స్వరూప రాణి ఈ యాంత్రిక యుగంలో విద్యార్హతలు లేని మహిళలు మసలుకొన వలసిన తీరును వివరించారు. కార్యక్రమంలో స్పందన మహిళా మండలి అధ్యక్షురాలు, శ్రీమతి సోల జానకి దేవి, చైతన్య మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎం. భవానమ్మ, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకులు శ్రీమతి పందిళ్లపల్లి అరుణమ్మ పాల్గొన్నారు.

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు!

గొలగమూడి వెంకయ్య స్వామి 13వ ఆరాధ నోత్సవాలు ఈ నెల 22 తేది నుంచి 24 తేది వరకు జరుగ నున్నాయి. 22 తేది శేష వాహనం; రాత్రి డేగా వెంకట సుబ్బయ్య హరికథా కాలక్షేపం వుంటాయి. 23 తేది గరుడసేవ; రాపూరు సుబ్బారావు ట్రూపు చే రామాంజనేయ యుద్ధం నాటకం, 24 తేది సుప్రభాత సేవ; చీమకుర్తి నాగేశ్వర రావు, వై. గోపాల రావులు సత్యహరిశ్చంద్ర నాటకం ప్రదర్శిస్తారు. ఆరాధనోత్సవాల్లో భక్తులకు ఉచిత సేవలు అందించేందుకు వాలెంటీర్లుగా పనిచేసే ఉత్సాహం వున్న వారు ఫోటోతో సహా గొలగమూడి వెంకయ్య స్వామి కార్యాలయంలో దాఖలు చేసి గుర్తింపు కార్డు పొందవచ్చని హ్యూమానిటేరియన్ మిషన్ కన్వీనర్ కెవి రత్నం కోరుతున్నారు.

ఉరఉర

మొదటి పేజీ కొరవ

నిపుణుల్ని ఫోన్ ద్వారా సంప్రదించి లక్ష్మిపార్వతి వైద్య పరీక్షల ఏర్పాట్లు చేయించారు. లండన్‌లోని డాక్టర్లతో మాట్లాడి నందుకు ఫోను బిల్లు వేలాది రూపాయలు రావడంతో, బిల్లు మీద "ముఖ్యమంత్రి గారి నోటి ఆదేశాను సారం లండన్‌కు ఫోన్ చేయటమైంది" అని నోట్ రాసి, బిల్లును పాస్ చేయించారు.

డాక్టర్ మహాలక్ష్మి, డాక్టర్ సుశీలమ్మ ఇప్పుడు ప్రతి రోజూ ఎన్టీఆర్ నివాసానికి వెళ్లి లక్ష్మిపార్వతిని పరీక్షిస్తున్నారు. అల్ట్రాసోనోగ్రఫీ పరీక్ష కోసం సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రిలోని ఫాలిక్యులర్ సోనోగ్రఫీ పరికరాన్ని వ్యాన్‌లో ముఖ్యమంత్రి నివాసానికి తరలించి రహస్యంగా పరీక్షలు నిర్వహించారు.

మూడు నెలల నుంచి ఆరు నెలల దాకా మెడికల్ అబ్జర్వేషన్‌లో వుండేందు కోసమే కొంత కాలం తాను విహారాది పనిలో నిమగ్న మవుతున్నానని లక్ష్మిపార్వతి ఆ మధ్య ప్రకటించారు. లక్ష్మిపార్వతిని డిస్టర్బ్ చేయకూడదని ఎన్టీఆర్ సందర్శకుల్ని ఇంటికి రాకుండా ఇటీవల కట్టడి చేశారు.

ప్రపంచ బ్యాంకు సహాకారం నిమ్స్‌లో నిర్వహించిన ఒక అంతర్జాతీ వైద్య సదస్సుకు డాక్టర్ మహాలక్ష్మి ఆహ్వానం వచ్చినప్పటికీ, లక్ష్మిపార్వతి వైద్య పరీక్షలకు అందుబాటులో వుండేందుకు ఆ పర్యటనను ఎన్టీఆర్ మాన్పించారు. సంతాన సాఫల్యానికి సహకరిస్తున్నారన్న కారణంగా జూనియర్ అయినప్పటికీ డాక్టర్ సుశీలను సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా నియమించారట. అలాగే మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి బంధువైన డాక్టర్ మహాలక్ష్మిని రిటైర్ అయినప్పటికీ వైద్య విధాన పరిషత్ ఛైర్మన్ పదవి వరించింది.

సినిమా

9 పేజీ కొరవ

శ్రీదేవి తల్లి రాజేశ్వరి "ఆ అమెరికా హాస్పిటల్ మీద నష్ట పరిహారం కేసు వేయనున్నారటగా" అని అడిగితే ఆమె బలహీనంగా నవ్వి "కొన్ని పత్రికలు సృష్టించిన సంచలనం అది. ఏమైతేనేం - మొత్తానికి మునుపటి కన్నా ఆరోగ్యంగా తిరిగొచ్చాను కదా - అంతా భగవంతుని కృప" అందామె దేవుని పటాల వైపు చూస్తూ.

సౌరభాలు

4 పేజీకొరవ

కామిడీ కిక్కులు ప్రజలు మెచ్చారు. డాక్టర్ కుందుర్తి సత్యనారాయణ మూర్తి, దుగ్గొట్టి వేంకట రమణయ్య, యమునాచార్యులు, హయగ్రీవా చార్యులు, వోలేటి పార్వతీశం, జి. పురుషోత్తమ రావు కవితలు సామాన్యంగా వుండినాయి. గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గారు తనకు 1963 లో లలిత సంగీత పోటీల్లో ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం బహుమతి ఇచ్చిన విషయం గుర్తుకు తెచ్చుకొన్నారు. పుస్తక పఠనం పూర్తిగా తగ్గిపోయిన ఈ రోజుల్లో భాషను రిపేరు చేసుకొనేందుకు ఇటువంటి కవి సమ్మేళనాలు వుపయోగ పడతాయన్నారు. కార్యక్రమానికి విజయవాడ స్టేషన్ డైరక్టర్ డాక్టర్ రేవూరి అనంత పద్మనాభ రావు స్వాగతం పలుకగా, అసిస్టెంట్ డైరక్టర్ శ్రీమతి ప్రయాగ భారతి వందనాలు చెల్లించారు. చివరన సినీ నటుడు ధూళిపాళ సీతారామ శాస్త్రి ప్రదర్శించిన చాణక్య ఏకపాత్రాభినయంలో మునుపటి వాడి వేడి కన్పించలేదు.

తిరునాళ్ల

4 పేజీ కొరవ

ఈరోజే తెలుసు కొన్నా, జీవితంలో ఈ రోజును మరచి పోలేనన్నారు. మంత్రి దేవేంద్ర గౌడ్ ప్రసంగించ బోయేసరికి చిటపట చినుకులు మొదలై తరువాత గంట పాటు కుండపోత వర్షం కురిసి దూరాభారం నుంచి వచ్చిన కార్యకర్తలు తడిచి ముద్దయ్యేట్లు చేసింది.

ఐమిఝార్గరైతు
సంవత్సరచందా రూ. 100/-
అర్ధసంవత్సర చందా రూ. 50/-
విడిప్రతిరూ. 2/-

ఉత్తరక్రియలు



స్వర్గీయ మాగుంట కోటారెడ్డి గారి కోడలు, స్వర్గీయ వంగల్లు కోదండరామరెడ్డి గారి కుమార్తె

మాగుంట అనసూయమ్మ గారు

అకస్మాత్తుగా 7.8.95 తేది స్వర్గస్తురాలైనది
వారికి దైవనన్నిధిలో చిరశాంతి కలుగాలని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. వారి ఉత్తరక్రియలు

23.8.95 తేది రాత్రి నిలుపు

24.8.95 తేది ఉదయం ఎత్తురేవు

నెల్లూరు, నవాబుపేట, బంగ్లాతోటలోని మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

మాగుంట కోదండరామరెడ్డి - భర్త

కుమారులు - కోడళ్లు

మాగుంట శ్రీనివాసులు రెడ్డి - సాయిలక్ష్మి
మాగుంట శివకోటారెడ్డి - కామాక్షి
ద్వారకనాథ్ M రెడ్డి - వన
మాగుంట మహిధర్‌రెడ్డి - సువర్ణ

కుమార్తె - అల్లుడు

మెట్టా రమణమ్మ - చంద్రశేఖరరెడ్డి

Published by Nellore Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (I) Ltd